

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 205 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 21, జూన్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్








# అసలు "నేరస్తులు" ఎవరు ?



**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

సామాన్య ప్రజలను కక్షగట్టి అనునిత్యం వేధిస్తుండడం నేర పరిగణలో భాగమని డాక్టర్ బరిగెల శివ తన అభిప్రాయాన్ని వెలబుచ్చారు.అవినీతి అక్రమాలు హద్దులు లేకుండా పెరిగిపోతున్న నేటి దినాల్లో అధికార యంత్రాంగం రాజకీయ యంత్రాంగం ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసగించడం కరుడుగట్టిన నేర పరిగణలో భాగమేనన్నారు.ప్రమాణాల పూర్వకంగా హామీలు ఇచ్చి నెరవేర్చకపోవడం మోసంలో భాగమైనప్పుడు అలాంటి మోసం నేరం ఎందుకు కాకూడదని ప్రశ్నించారు. ఏ ప్రభుత్వ కార్యాలయాలలో చూసిన అధికారులు నిజాయితీని ప్రదర్శిస్తామంటూ తెలుపుతూనే సమస్యల పరిష్కార మార్గాలను చూపిస్తామంటూ తక్కువ సమయాల్లోనే మాటలు మారుస్తుండడం అబద్ధాలు మాట్లాడుతుండడం ఇచ్చిన మాటలకు కట్టుబడి నిలబడకుండా వ్యవస్థల పరంగా వ్యతిరేక పనులు చేస్తున్నడం ఒకరకంగా చెప్పాలంటే ప్రభుత్వ వ్యవస్థలను నిలువునా నాశనమయ్యేలా వ్యవహరిస్తుండడం నేరగాళ్ల చరిత్రకు సరితూగే విధంగా ఉంటుంద న్నారు. దేశవ్యాప్తంగా ఎక్కడ చూసినా రాజకీయా అండతో పోలీస్ అధికారులు అక్రమ కేసులు పెట్టడం వాటన్నిటిని కోర్టులలో తేల్చుకోపోండని వదిలేయడం సామాన్యులను కోర్టు మెట్లు ఎక్కిస్తూ

- మిగతా 2లో..



- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేవాళ్ళు
- భారత రాజ్యాంగాన్ని ప్రమాదంలోనికి నెట్టేవాళ్ళు
- అధికార దుర్వినియోగానికి పాల్పడేవాళ్ళు
- సామాన్య ప్రజలను వేధించేవాళ్ళు
- అధికార అహంతో సామాన్యులపై అక్రమ కేసులు కట్టేవాళ్ళు
- అవసరాల కోసం రాజకీయ పార్టీలు మారేవాళ్ళు
- అక్రమంగా భూములు కబ్జాలు చేసి వేలకోట్లు సంపాదించే వాళ్ళు
- అబద్దాలను ప్రచారం చేసేవాళ్ళు
- ప్రజలకు ప్రమాణ పూర్వకంగా హామీలు ఇచ్చి మోసం చేసేవాళ్ళు
- ప్రభుత్వ వ్యవస్థలను రక్షించాల్సిన అధికారులు రాక్షసుల్లా ప్రవర్తించేవాళ్ళు
- ఆడవాళ్లను వేధిస్తూ ప్రాణాలు తీసేవాళ్ళు
- నిజాయితీపరుల మీద నిందలు వేస్తూ వాళ్ల జీవితాలను నాశనం చేసేవాళ్ళు
- తప్పుడు కేసులను తీసుకొని మనస్సాక్షిని సంపుకుని వాదిస్తూ న్యాయస్థానాలను మోసగిస్తూ తప్పుతోవ పట్టించేవాళ్లు : డాక్టర్ బరిగెల శివ



## బనకచర్లపై ఎపి సిఎంతో
# చర్చలకు సిద్ధం

- జలవివాదాల పరిష్కారానికి ముందుంటాం
- ఎపితో కలసి వెళ్లాలన్నదే మా సిద్దాంతం
- ఇరు రాష్ట్రాల మధ్య వివాదాలు కోరుకోవడం లేదు
- 23న కేబినేట్‌లో చర్చించి ఎపిని చర్చలకు ఆహ్వానిస్తాం
- బిఆర్ఎస్ హయాంలోనే బనకచర్ల కోసం జీవోలు
- ఆనాడు మాట్లాడని హరీష్ ఇవ్వాళ మాట్లాడడంలో అర్థం లేదు
- ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో సిఎం రేవంత్ రెడ్డి

7





# విశాఖ చేరుకున్న ప్రధాని మోడీ

విమానాశ్రయంలో గవర్నర్, చంద్రబాబు స్వాగతం

**విశాఖపట్నం,జూన్ 20(జై భీమ్ న్యూస్) :**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం విశాఖకు చేరుకున్నారు. అంతర్జాతీయ యోగాలో పాల్గొనేందుకు ఒడిశా నుంచి నేరుగా విశ్శాఖకు వచ్చారు. విమానాశ్రయంలో ఆయనకు గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు. శనివారం విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి ఐఎన్ఎస్ డేగాకు చేరుకుని, అక్కడ నుంచి నౌకాదళ అతిథిగృహానికి వెళ్లి రాత్రికి అక్కడే బస చేస్తారు. 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉదయం ఆర్కే బీచ్‌లో నిర్వహించే యోగాసనాల్లో పాల్గొంటారు. కార్యక్రమాలు ముగిసిన తర్వాత ఉదయం 11.50 గంటలకు దిల్లీకి తిరుగు పయనమవుతారని సమాచారం.

## కొండా మురళి వ్యాఖ్యలపై
# నివేదిక కోరాం

పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

2



# ఒడిశాలో నవశకం ప్రారంభం అయ్యింది

- ఏడాది పాలనలో ఎంతో మార్పు కనిపిస్తోంది
- రూ.18,600 కోట్ల విలువైన 105 ప్రాజెక్టులకు ప్రారంభం
- జగన్నాధుడి కోసం ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించా
- ఒడిశా పర్యటనలో ప్రధాని మోడీ

2

# అసలు "నేరస్తులు" ఎవరు ?

మొదటి పేజీ తరువాయి

అధికార దుర్వినియోగానికి పాల్పడడం కూడా నేర చరిత్రలో భాగమేనన్నారు.అబద్ధాలు ఆడడం వేరు మోసం చేయడం వేరైనప్పటికి అధికారం రాకముందు నిజాయితీగా మాట్లాడినోళ్లంతా అధికారం చేతిలోకి రాగానే అబద్దాలాడుతూ మోసాలు చేస్తూ వ్యక్తిగత క్రూరత్వాన్ని వెళ్లగక్కుతుండడం కూడా ఇంచుమించు నేర చరిత్రలో భాగమేనన్నారు.అవినీతిని పెంచి పోషించడం ప్రక్కగా కఠోరనమైన నేరపరిజ్ఞానమన్నారు.అక్రమాలకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరూ నేరస్తులతో సమానమన్నారు.అత్యధికంగా నేరచరిత్ర కలిగిన వ్యక్తులు రాజకీయాల్లో కొనసాగుతూ ఉండడం అదికూడా నేరమేనన్నారు.ప్రజలను మోసగించడం నేర పరిగణలోనికి రాధా అంటూ సూటిగా అడిగారు.వృత్తి ధర్మానికి ద్రోహంచేస్తూ కనిపించని స్వభావాన్ని కనుసందుల్లో ప్రదర్శిస్తూ వ్యవస్థలకు ద్రోహం చేయడం కూడా నేరపరిగణలో భాగమేనన్నారు.ఆదాయానికి మించిన ఆస్తులు కూడాపెట్టడం కఠినమైన నేరమన్నారు.సత్యాన్ని అసత్యంగా మలుస్తూ అడ్డగోలు అణిచివేతను ప్రదర్శించడం కఠినమైన నేరమన్నారు.దేవాలయాల భూములను కబ్జాలు పెట్టడం కఠినమైన నేరస్తులు చేసే పనులన్నారు.పాఠశాలల భూములను కబ్జాలు పెట్టడం కఠినమైన నేరగాళ్ళ పనేనన్నారు.మనస్సాక్షిని చంపుకొని అక్రమాలను ప్రోత్సహిస్తుండడం పక్కానేరగాళ్ళ చరిత్రకు సరితూగుతారన్నారు.నిజాయితీపరులను అకారణంగా ప్రాణాలు తీస్తుండడం కరుడుగట్టిన నేరగాళ్లతో సమానమన్నారు.రాజకీయాల్లో పగలు కొనసాగిస్తూ వ్యక్తిగత కక్షలను నెరవేర్చుకోవడం కూడా ఇంచుమించు నేరగాళ్ల చరిత్రకు సమానమన్నారు.అబద్దాలను ప్రచారాలు చేస్తుండడం నిజాలను కనుమరుగు చేస్తుండడం నేరస్తుల చరిత్రలను జ్ఞాపకం చేస్తుందన్నారు.భూకబ్జా రౌడీలను ప్రోత్సహిస్తుండడం కరుడుగట్టిన నేరచరిత్ర కలిగిన వ్యక్తుల కన్నా ప్రమాదమైనోళ్లన్నారు.మదమెక్కువై అక్రమ కేసులు కట్టిస్తుండడం పేదలపై పగ తీర్చుకోవడం లాంటివి కరుడుగట్టిన నేరస్తులకు సమానమన్నారు. మతవిద్వేషాలని రెచ్చగొడుతూ మతాలను ప్రోత్సహిస్తూ దాడులు చేయిస్తుండడం చట్ట విరుద్ధమైన నేరమన్నారు.ఆడవాళ్లను అత్యంత హీనంగా అవమాన పరుస్తుండడం,ఆడవాళ్లను వేధింపులకు గురి చేస్తుండడం,ఆడవాళ్ళపై అఘూత్యాలకు పాల్పడుతుండడం, ఆడవాళ్లను కిరాతకంగా హతమారుస్తుండడం కరుడుగట్టిన నేరగాళ్లు చేసే పనులన్నారు.డ్రగ్స్ గంజాయిని పెంచి పోషిస్తూ వ్యాపారాలు చేస్తూ ఆస్తులు సంపాదించడం నేరస్తులు చేసే పనులన్నారు.నిజాయితీపరులపై దాడులను పురికొలుకుతుండడం నేరస్తులకు అలవాటుగా మారిపోయిందన్నారు.అధికారం అడ్డం పెట్టుకొని అందినంత దోచుకోవడం అక్రమంగా సంపాదించడం అవినీతి సొమ్మును పోగుచేసుకుంటుండడం ప్రధానమైన నేరగాళ్లు చేసే పనులన్నారు.దేవాలయాలను మసీదులను క్రైస్తవ ఆలయాలను అడ్డం పెట్టుకొని దోచుకోవడం కూడా నేరం లాంటిదేనన్నారు.సాధారణంగా సమాజంలో మర్డర్లు చేసేవాళ్లను, మానభంగాలు చేసేవాళ్లను, దొంగతనాలు చేసేవాళ్లను, దోపిడీదారులను,రేపిస్టులను,నకిలీ విత్తనాలను విక్రయించే వాళ్లను,వాటితోపాటు పరువు రకాల క్రిమినల్ నేరచరిత్ర కలిగిన వ్యక్తులను చట్ట పరిధిలో కరుడుగట్టిన నేరగాళ్లుగా పరిగణిస్తామన్నారు.అలాంటిది ఈ మధ్యకాలంలో చట్టాలను చేతిలోకి తీసుకొని విధ్వంసాలను సృష్టిస్తుండడం,ప్రజాస్వామ్యంపై దాడి చేస్తుండడం,రాజ్యాంగాన్ని అణిచివేస్తుండడం,మతాల పేరున దాడులు చేస్తూ ప్రాణాలు తీస్తుండడం,కరుడుగట్టిన భూకబ్జాలకు పాల్పడుతూ దేవాలయాల భూములు ప్రభుత్వ భూములు పాఠశాలల భూములు విశ్వవిద్యాలయాల భూములు అకారణంగా కబ్జాలు చేస్తూ వేలకోట్ల ఆస్తులు సంపాదిస్తుండడం,సామాన్యుల హక్కులను శాశ్వతంగా నిర్మూలిస్తుండడం,అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ రాజకీయ దుర్వినియోగానికి పాల్పడుతూ ప్రభుత్వ అధికారులు అవినీతి నిరోధక శాఖలకు చిక్కుతూ.... రాజకీయ నాయకులు ఐటి ఈడి సిఐడి లాంటి సంస్థలచే కేసులు కట్టబడి అక్రమ ఆస్తుల సంపాదనలో ఇరుక్కుపోతూ ఇలా చెప్పుకుంటూ పోతే వందల సంఖ్యలో న్యాయస్థానాలకు విరుద్ధంగా చట్టాలకు విరుద్ధంగా అక్రమమైన పద్ధతిలో అవినీతిపరమైన పద్ధతిలో జీవితాలను కొనసాగిస్తున్న ప్రతి ఒక్కరూ నేర పరిగణలోకి వస్తారని తన వ్యక్తిగత అభిప్రాయాన్ని తెలియజేశారు.సమాజంలో నిజాయితీగా బతికే వాళ్ళ సంఖ్య తగ్గిపోతుండడంతో వ్యవస్థలు అంతరించిపోతున్నాయని.రాజకీయాల్లో నేర చరిత్ర కలిగిన నాయకులు ఎక్కువైపోతుండడంతో రాజకీయాలకు ప్రభుత్వాలకు విలువ లేకుండా పోతుందన్నారు.న్యాయస్థానాలలో అవినీతి అక్రమాలకు సంబంధించి భూకబ్జాలకు సంబంధించి ఆస్తి తగాదాలకు సంబంధించి కుటుంబ కలహాలకు సంబంధించి విడాకుల కేసులకు సంబంధించి పోలీస్ అధికారులు కడుతున్న అక్రమ కేసులకు సంబంధించి సామాన్యులపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా భూకబ్జాదారులకు అండగా నిలుస్తుండడం సంబంధించి అనేక రకాలుగా తప్పుడు కేసులను డబ్బుల కోసం తీసుకొని మనస్సాక్షిని చంపుకొని న్యాయస్థానానికి వ్యతిరేకంగా కేసులు వాదిస్తూ సామాన్యుల జీవితాలతో చెలగాటలాడుతుండడం ఎంతటి నేరమో న్యాయనిపుల మనస్సాక్షికే వదిలేయాలన్నారు.అలాంటివన్నీ నేరపరమైనవేనన్నారు.కొత్త రకమైన ట్రెండ్ లో నిజాయితీపరులను రక్షించడం వదిలేసి కరుడుగట్టిన భూకబ్జాదారులను కరుగరుడుగట్టిన అవినీతి, అక్రమ అధికారులను,కాపాడడం కోసం న్యాయస్థానాల్లో న్యాయవాదులు న్యాయమూర్తులు ముందు వాదనలు వినిపించడంలో కుస్తీలు పట్టినంత పని చేస్తున్నారన్నారు.చరిత్రలో ఎప్పుడు లేని విధంగా దేశవ్యాప్తంగా కోట్లలో కేసులు పెండింగులలో ఉంటున్నాయంటే దానికి ప్రధాన కారణం అక్రమంగా ఎన్ని కేసులు కట్టబడుతున్నాయో వ్యవస్థలు ఎటు పోతున్నాయో ఏం అర్ధం కావటం లేదన్నారు.ప్రభుత్వాల స్వీయ రక్షణలో ప్రతిపక్షాలపై కుట్రలు చేయడం రాజకీయపరంగా ఉండాలి గాని వ్యక్తిగతపరంగా ఉండదన్నారు.తెలంగాణలో రాజకీయపరమైన ప్రభుత్వ ప్రజ ఆస్తినష్టం జరిగిందని కేసుల విచారణ జరుగుతుందని ప్రభుత్వాలు ప్రజలు ప్రజాస్వామ్య వాదులు భావిస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్లో కక్ష సాధింపు చర్యలో భాగంగా దేశమంతా ఒకటై మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని పిచ్చిపిచ్చిగా కక్షగడుతున్నారన్నారు.ప్రభుత్వమే పనిగట్టుకొని జగన్ సామర్థ్యాన్ని ప్రజల్లో పెంచుతుందన్నారు.నేరం చేసేవాడు నేరస్తుడైతే పరోక్షంగా కొనసాగించబడుతున్న నేరాలను,సామాన్య నేరాలను, కఠినమైన నేరాలను,కఠోరమైన నేరాలను,కరుడుగట్టిన నేరాలను,కక్ష సాధింపు నేరాలను,వాటిని పెంచి పోషిస్తూ,కొనసాగిస్తున్న నేరాలను చేసేటోళ్లతోపాటు అవినీతి అక్రమార్కులకు,కరుడుగట్టిన నేరస్తులనే బిరుదులు ఇవ్వడంలో ఎలాంటి తప్పు ఉందో ప్రజలు అర్ధం చేసుకొని నిర్ధారించాలన్నారు.

# ఒడిశాలో నవశకం ప్రారంభం అయ్యింది

**ఏడాది పాలనలో ఎంతో మార్పు కనిపిస్తోంది**
**రూ.18,600 కోట్ల విలువైన 105 ప్రాజెక్టులకు ప్రారంభం**
**జగన్నాధుడి కోసం ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించా**
**ఒడిశా పర్యటనలో ప్రధాని మోడీ**

**భువనేశ్వర్,జూన్ 20(జై భీమ్ న్యూస్):**



ఒడిశాలో మొదటిసారిగా ఏర్పడ్డ బీజేపీ ప్రభుత్వం సుపరిపాలన, ప్రజా సేవలతో విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసిందని.. ఇది ఎంతో ప్రత్యేకమైన రోజని ప్రధాని మోడీ అన్నారు. ఈ వార్షికోత్సవం కేవలం ప్రభుత్వ వార్షికోత్సవం మాత్రమే కాదని.. ఇది సుపరిపాలన స్థాపన వార్షికోత్సవమని అభివర్ణించారు. ఏడాదిలో ప్రజలకు సుపరిపాలన అందించిన ముఖ్యమంత్రి మోహన్ మాఝి, ఆయన మొత్తం బృందాన్ని అభినందిస్తున్నానని అన్నారు. కాగా, 2024 జూన్ లో జరిగిన ఒడిషా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బీజేడీని మట్టికరిపించి.. ఒడిషా రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా అక్కడ బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రాష్ట్రాల్లో సామాజిక ఆర్థిక అభివృద్ధి విషయంలో నవశకం ప్రారంభమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బిహార్ నుంచి ఒడిశా పర్యటనకు వెళ్లిన ఆయన.. రూ.18,600 కోట్ల విలువైన 105 ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధాని మాట్లాడారు. సుపరిపాలన, ప్రజాసేవలో ఒడిశాలోని భాజపా ప్రభుత్వం విజయవంతంగా ఒక ఏడాది పూర్తి చేసుకుందని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆహ్వానాన్ని తాను సున్నితంగా తిరస్కరించానని ప్రధాని మోదీ ఈ సందర్భంగా వెల్లడించారు. 'జీ7 సదస్సు కోసం కెనడా వెళ్లినప్పుడు ట్రంప్ ఫోన్ చేశారు. వాషింగ్టన్ మీదుగా వెళ్లాలని సూచించారు. విందులో పాల్గొని చర్చించుకుందామని పిలిచారు. జగన్నాథుడి పుణ్యభూమికి వెళ్లడం నాకు ముఖ్యమని చెప్పా. ఆయన ఆహ్వానాన్ని సున్నితంగా తిరస్కరించా'అని చెప్పారు. పూరీ జగన్నాథ ఆలయంలోని రత్న భాండాగారాన్ని తెరవాలన్న ప్రజల డిమాండ్‌ను భాజపా ప్రభుత్వం నెరవేర్చిందని మోదీ చెప్పారు. కాంగ్రెస్ పాలనలో భారత్‌లో సుపరిపాలనకు చోటు లేకపోయిందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఒడిశా అవినీతి కేంద్రంగా నిలిచిందన్న ప్రధాని.. మౌలిక సదుపాయాల కల్పనలో అప్పటి ప్రభుత్వం విఫలమైందన్నారు. చాలా ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయని, క్రమంగా వాటిని అభివృద్ధి చేసేందుకు భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా రూ.18,600 కోట్ల విలువైన 105 అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. 'ఒడిశా విజన్ డాక్యుమెంట్'ను ఆవిష్కరించారు. అలాగే పలు కొత్త రైళ్లను ప్రారంభించారు. ఒడిశా పర్యటన అనంతరం.. ప్రధాని విశాఖకు రానున్నారు. రాత్రి అక్కడే బస చేసి, శనివారం ఉదయం ఆర్కే బీచ్‌లో నిర్వహించబోయే యోగా కార్యక్రమంలో పాల్గొననున్నారు.

# సన్న వడ్ల బోనస్ కూడా బోగసే

**ఇంకా విడుదల కాని రూ. 1,161 కోట్లు బోనస్ మొత్తం**
**సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు**

**హైదరాబాద్,జూన్ 20(జై భీమ్ న్యూస్) :**

సన్న వడ్ల బోనస్ కూడా బోగస్ అయింది.. సన్న వడ్ల బోనస్‌పై సన్నాయి నొక్కులేనా అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. యాసంగిలో సన్నాల కొనుగోలు పూర్తయినా రూ. 1,161 కోట్లు బోనస్ ఇంకా విడుదల చేయకపోవడం దుర్మార్గం అని మండిపడ్డారు. 4.01 లక్షల మంది రైతుల నుంచి 23.22 లక్షల టన్నుల సన్నాలు సేకరించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా బోనస్ చెల్లించలేదు. రాష్ట్రంలో పొద్దు తిరుగుడు రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది. సన్ ఫ్లవర్ కొనుగోలు పూర్తయి 75 రోజులు దాటినా కూడా రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకపోవడం రైతుల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి అద్దం పడుతున్నది. ఒక సిద్దిపేట జిల్లాలోనే 50 శాతం రైతులకు డబ్బులు ఇవ్వలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సన్‌ఫ్లవర్ రైతుల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్ధమవుతుంది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. పంట కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు వేస్తామని ప్రగల్భాలు పలికిన మంత్రి గారు. రెండు నెలలు దాటినా ఇప్పటికీ రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకపోవడం శోచనీయం. వెంటనే రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 1,116 కోట్ల సన్నాల బోనస్ డబ్బులతో పాటు సన్ ఫ్లవర్ రైతులకు పంట కొనుగోలు డబ్బులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతులను గోస పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారింది. ప్రతీచోట రైతులు రో÷–డడెక్కే పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల ముందు అబద్ధపు హామీలు, గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన మీరు, పాలన కూడా అదే అబద్ధాలతో నడిపిస్తున్నారు. అడుగడుగునా ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యం బయటపడుతోంది. రుణమాఫీ 50 శాతం రైతులకి కూడా అందలేదు. పోయిన వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టారు. యాసంగిలో రైతు భరోసా సగం మందికి కూడా ఇవ్వలేదు. ఎన్నికల ముందు 15 వేల రైతు భరోసా అని చెప్పి మాట తప్పి 12,000కి పరిమితం చేశారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా అని చెప్పి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. రైతు కూలీల పరిస్థితి అయితే అధోగతే. ఎన్నికల హామీల్లో అన్ని పంటలకు బోనస్ అని చెప్పి రైతులను మభ్యపెట్టి ఇప్పుడేమో సన్నాలకి పరిమితం చేసి ఆ సన్నాలకు కూడా ఎగనామం పెట్టారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా, యాసంగిలో కొనుగోలు చేసిన సన్నాలకు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం బోనస్ చెల్లించకపోవడం రైతులను వంచించడమే. ఎంతో కష్టపడి పంట పండించినా, అది ప్రభుత్వ కొనుగోళ్లు లేక దళారుల పాలవుతోంది. కొనుగోలు చేసిన పంటలకు డబ్బులు ఇవ్వకపోవడంతో ప్రభుత్వం రైతులను మరింత దయనీయ స్థితికి నెడుతున్నది. యాసంగిలో బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తే తప్ప కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాని దుస్థితి. ఈ ప్రభుత్వ చేతగానితనం, నిర్లక్ష్యం కారణంగా రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. పంట పెట్టుబడి సహాయం అందించడంలో వైఫల్యం. పండించిన పంటకు గిట్టుబాటు ధర కేటాయించడంలో వైఫల్యం. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో వైఫల్యం. ధాన్యం కొనుగోలు చేయడంలో వైఫల్యం. కొన్న ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రాష్ట్రంలో కొనుగోలు చేసిన సన్ ఫ్లవర్ పంటకు డబ్బులు విడుదల చేయాలని, అదేవిధంగా సన్నాలకు బోనస్ డబ్బులు కూడా విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# బాసర ట్రిపుల్ ఐటిలో నేటితో దరఖాస్తులకు నేడు చివరితేదీ

**బాసర,జూన్ 20(జై భీమ్ న్యూస్):**

బాసరలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) లో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సులో ప్రవేశాల కోసం దరఖాస్తు గడువు జూన్ 21 చివరి తేదీతో ముగియనుంది. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 18,775 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. జూలై 4న ప్రవేశ ఫలితాలు విడుదల చేయబడతాయి. జూలై 7న మొదటి విడత కౌన్సిలింగ్ ప్రారంభమవుతుంది. ఆర్జీయూకేటీ అందించే ఆరు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బీటెక్ ప్రోగ్రామ్‌కు రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. విద్యార్థులకు ఉచిత నివాస విద్య, ఆధునిక ప్రయోగశాలలు, నైపుణ్య అభివృద్ధి కేంద్రాలు వంటి అనేక వసతులు కల్పిస్తూ, ఈ విశ్వవిద్యాలయం విశిష్టతను చాటుకుంటోందని పేర్కొన్నారు.

# భారత్ కోసం గగనతలం తెరిచిన ఇరాన్

**ఇరాన్ నుంచి భారతీయ విద్యార్థులు వెనక్కి**

**న్యూఢిల్లీ,జూన్ 20(జై భీమ్ న్యూస్):**

ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ఉధృతమవుతున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇండియాకు ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తూ ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయ విద్యార్థులు తిరిగి స్వదేశానికి వెళ్లేందుకు వీలుగా ఇప్పటికే మూసివేసిన ఎయిర్‌స్పేస్‌ను ఆ దేశం తెరిచింది. దీంతో ఇరాన్ నగరాల్లో చిక్కుకుపోయిన సుమారు 1,000 మంది భారతీయ విద్యార్థులను 'ఆపరేషన్ సింధు' కింద ప్రత్యేక విమానాల్లో న్యూఢిల్లీకి తీసుకువస్తున్నారు. రాబోయే రెండ్రోజుల్లో వీరంతా ఢిల్లీకి చేరుకుంటారు. కాగా, ఇరాన్‌లో ఉంటున్న భారతీయ విద్యార్థులతో వస్తున్న తొలివిమానం శుక్రవారం రాత్రి 11 గంటలకు న్యూఢిల్లీ చేరే అవకాశం ఉంది. రెండో విమానం శనివారం ఉదయం, మూడో విమానం అదేరోజు సాయంత్రం ఇండియాకు చేరుకుంటాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య క్షిపణి, డ్రోన్ దాడులు కొనసాగుతుండటంతో దాదాపు అన్ని అంతర్జాతీయ విమానాలకు ఎయిర్‌స్పేస్‌ను ఇరాన్ మూసివేసింది. అయితే ఇండియా కోసం ప్రత్యేకమైన క్యారిడార్ ఏర్పాటు చేసి అక్కడి నుంచి తరలించేందుకు ఇరాన్ ప్రభుత్వం అంగీకరించింది. ఇరాన్‌లో 4,000 మందికి పైగా భారతీయులు నివసిస్తుండగా, వీరిలో సగం మంది విద్యార్థులు ఉన్నారు. 'ఆపరేషన్ సింధు' కింద భారత ప్రభుత్వం 110 మంది భారతీయ విద్యార్థులను ఇప్పటికే న్యూఢిల్లీకి తీసుకువచ్చింది. వీరంతా ఇరాన్ నుంచి అర్మేనియా చేరుకోవడంతో అక్కడి నుంచి వారిని ప్రత్యేక విమానంలో ఢిల్లీ తీసుకువచ్చారు. వారం క్రితం ఇజ్రాయెల్ చేసిన మెరుపు దాడులతో ఇరాన్‌లోని అనేక స్థావరాలు ధ్వంసమయ్యాయి. అనంతరం ఇజ్రాయెల్‌పై క్షిపణి, డ్రోన్‌లతో టెహ్రాన్ ప్రతిదాడులకు దిగింది. ఈ నేపథ్యంలోనే తన గగనతలాన్ని మూసివేయడంతో అంతర్జాతీయ విమాన సర్వీసులు నిలిచిపోయాయి. తాజాగా భారతీయ విద్యార్థులను తరలించేందుకు ఇరాన్ ప్రత్యేకంగా మినహాయింపు ఇవ్వడంతో తరలింపు ప్రక్రియ సులభం కానుంది. ఇదిలాఉంటే, ఇరాన్‌లో దాదాపు 4వేల మంది భారతీయులు ఉండగా.. అందులో 2వేల మంది విద్యార్థులేనని సమాచారం.

# కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరాం

**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్,జూన్ 20(జై భీమ్ న్యూస్):**

మాజీ ఎమ్మెల్సీ, మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరామని, డీసీసీ పరిశీలకుడి నుంచి నివేదిక వచ్చాక స్పందిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. కొండా మురళి పరకాల సీటుపై రేవూరి ప్రకాశ్ రెడ్డిపై ఘాటు వ్‌ఆయఖ్యలు చేశారు. ఇకపోతే సంబంధం లేని పంచాయతీ ఎన్నికలపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడటం సరికాదని ఆయనకు సూచించినట్టు తెలిపారు. న్యాయస్థానంలో ఉన్న అంశంపై పొంగులేటి మాట్లాడటంపై తాను అభ్యంతరం వ్యక్తం చేసినట్లు వివరించారు. పార్టీ కార్యకర్తలను ఉత్సాహపరిచేందుకు మాట్లాడిన మాటలే తప్ప వేరే ఉద్దేశం కాదని పొంగులేటి చెప్పినట్లు వివరించారు. న్యాయస్థానం తీర్పు తర్వాతనే పంచాయతీ ఎన్నికలు ఉంటాయని పీసీసీ అధ్యక్షుడు స్పష్టం చేశారు. మంత్రులైనా, ఎమ్మెల్యేలైనా తమ పరిధిలో లేని అంశాలను మాట్లాడవద్దని సూచించారు. ఇతరుల శాఖల్లో ఎవరూ జోక్యం చేసుకోవద్దని స్పష్టం చేశారు. విధానపరమైన అంశాల విషయంలో పార్టీపరంగా చర్చించి, మంత్రి మండలిలో నిర్ణయం తీసుకున్న అంశాలపై మాట్లాడితే ఎలాంటి అభ్యంతరం ఉండదని వివరించారు. అలా కాకుండా అంతర్గతంగా మాట్లాడుకున్న అంశాలను మీడియాతో మాట్లాడవద్దని మాత్రమే తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికలో తానే అభ్యర్థిని అని అజహరుద్దీన్ మాట్లాడటంలో తప్పు లేదన్న మహేశ్‌కుమార్‌గౌడ్.. గతంలో పోటీ చేసినందున తిరిగి తననే పోటీలో నిలుపుతారన్న భావనతో చెప్పి ఉంటారని అభిప్రాయపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలన్న కృతనిశ్చయంతో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్లు వివరించారు.

# దుబ్బాకలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్

**సిద్దిపేట,జూన్ 20(జై భీమ్ న్యూస్):**

దుబ్బాకలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తామని మంత్రి వివేక్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా వివేక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..12 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిందని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ చేస్తోందన్నారు. ప్రజలందరూ ఇందిరమ్మ ఇల్లు కోసం ఎదురుచూస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలకు స్వేచ్ఛనిచ్చామని చెప్పారు. ప్రజలకు మేలు చేయాలనదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ వంటి ఎన్నో మంచి పనులు చేసిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసినట్లుగా రూ.2 లక్షల రుణమాఫీ చేయలేదని అన్నారు. రైతులందరికి పెట్టుబడి సాయం కింద రైతు భరోసా అందిస్తున్నామని, సన్న వడ్లు పండించిన వారికి రూ.500 బోనస్ ఇస్తున్నామని పేర్కొన్నారు. పేద ప్రజలు కూడా సన్న బియ్యం తినాలనే సదుద్దేశంతో రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు.

# సంపాదకీయం

## ఆరోగ్య ప్రదాయిని యోగా !

నవ్వించడం యోగం..నవ్వకపోవడం రోగం అన్నారు. నవ్వుకూడా ఓ ఆరోగ్య ప్రక్రియ అని అందరూ తెలుసుకోవాలి. ఇకపోతే యోగా అన్నది భారతీయ జీవన విధానంలో ఉన్న ప్రాచీన ప్రక్రియ. ఇది శాస్త్రీయంగా రుజువు చేయబడింది. యోగాను పరిచయం చేసిన మనదేశం..ఇప్పుడు అంతర్జాతీయ యోగాను కూడా జరుపుకునేలా చేసింది. మనావులు ఎక్కడ ఉన్నా, ఏ స్థితితలో ఉన్నా యోగా వల్ల అనేకానేక రుగ్మతలను నిర్మూలించవచ్చు. యోగాతో శరీరం క్రమపద్ధతిలో మార్పు చెందడమే గాకుండా, జీర్ణప్రక్రియయతో పాటు, నాడీ వ్యవస్థను అదుపులో ఉంచుతుంది.. ఓ రకంగా చెప్పాలంటే యోగా అలవర్చుకున్న వారికి వారి శరీరం చెప్పినట్లుగా నడుచుకుంటుంది. విజ్ఞానశాస్త్ర ప్రకారం యోగా అంటేపరిపూర్ణ జీవనసార విధానం. భారతదేశం చేసిన ప్రయత్నంతో ఐక్యరాజ్యసమితి జూన్ 21న అంతర్జాతీయ యోగగా దినోత్సవంగా గుర్తించింది. దీంతో యోగాకు ప్రాధాన్యంతో పాటు, అంతర్జాతీ యంగా దీనిని ఆచరించే వారి సంఖ్య పెరిగింది. యోగా అనేది 5వేల సంవత్సరాల నుండి భారతదేశంలో ఉన్న జ్ఞానం యొక్కఅంతర్భాగంగా గుర్తించారు. యోగా చేస్తున్న వారిలో మానసిక, ఆరోగ్య సమస్యలు ఉండవని నిరూపితం అయ్యింది. నిత్యం యోగా చేసిన వారు ఆనందంగాను, ఉత్సాహంగానూ ఉండడాన్ని గమనించ వచ్చు. యోగ సూత్రాలను సరళంగా, వివరంగా, అందరికి అందుబాటులోనికి తీసుకురావటమే లక్ష్యంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. అత్యంత లాభాన్ని నిజజీవితంలో ఎలా అనుభవించగలం అన్న అంశం మీద ఇది కేంద్రీకృతమై ఉంటుంది. ఆరోగ్య సమస్యలు గాని, భావావేశాలు గాని, వ్యక్తిగత జీవితం పైన ప్రభావాన్ని చూపుతుంటాయి. అలాంటి వారు యోగా సాధన ద్వారా ఉపశమనం పొందవచ్చని నిరూపింతం అయ్యింది. జీవన సరళిలో చిన్న చిన్న మార్పులతో సమస్యలని సహజంగానే అధిగామించడం సాధ్యమనికూడా తెలుసుకోవచ్చు. నిత్యంయోగా చేస్తూ ఆనందమయ జీవితం పొందడానికి ప్రతి ఒక్కరూ కనీసం ఓ అరగంటయినా కేటాయిస్తే మంచి ఫలితం దక్కవచ్చు. ఏటా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రయత్నంగా భావించాలి. యోగాతో మనస్సు, శరీరం అదుపులో ఉంటుందని కూడా నిరూపితం అయ్యింది. ఇది వేల ఏళ్లుగా ఈ ప్రక్రియ సాగుతోంది. అందుకే ఐక్యరాజ్యసమితి మన వినతిని గుర్తించి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రకటించింది. జూన్ 21నే యోగా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం ఆరోజు ఉత్తరార్ధ గోళంలో అత్యధిక పగటి సమయం కావడమే. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుంది. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపుపొందడంతో అదేరోజును అంతర్జాతీయ యోగా దినోత్సవం గా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి ప్రధాని మోదీ సూచించారు. యోగా దినోత్సవం అందుబాటులోకి వచ్చాక దీనిని ఓ కార్యక్రమంగగా కాకుండా నిరంతర ప్రక్రియగా ఆచరించడం మొదల య్యింది. అనేక దేశాలు, దీనిని ఆరోగ్యంలో భాగంగా అమలు చేస్తున్నాయి. ముస్లిం దేశాలు సైతం దీని ప్రాధాన్యాన్ని గుర్తించాయి. దీర్ఘకాలిక రోగాలను సైతం అదుపు చేసే అవకాశం యోగా ద్వారా లభించగలదు. చాలా మంది యోగా అంటే శారీరక వ్యాయామము, కేవలం కొన్ని శారీరిక కదలికలు ,ఇంకా శ్వాస పక్రియ అని మాత్రమే అనుకుంటారు. నిజానికి మానవుని అనంత మైన మేధాశక్తి , ఆత్మశక్తిల కలయికగా నిరూపితం అయ్యింది. మానవుల ఆరోగ్యాన్ని,శరీరాన్ని, మనసును అదుపులో పెట్టుకునేలా రూపొందించిన అద్భుత ప్రక్రియ యోగ. ఇది ఎంతో ప్రాచీన కాలం నాటిది. రుషుల సాధనతో యోగా ప్రక్రియను రూపొందించారు. ఇది ప్రపంచానికి భారతదేశం అందించిన మహత్తర ప్రక్రియ. యోగాతో మనిషి శరీరం, మనస్సు, ఆరోగ్యం అదుపులో ఉండగలవు. దీనిలోజ్ఞాన యోగము (తత్వశాస్త్రము ), భక్తి యోగము , రాజ యోగం మరియు కర్మ యోగములు ఉన్నాయి. యోగాసనాలు అంటే రాజయోగ పక్రియలో పైన చెప్పిన యోగాలన్నిటిలో సమతౌల్యాన్ని , ఏకత్వాన్ని తీసుకువస్తాయి. యోగా అనేది ఆరోగ్యకరమైన శక్తిని పుంజుకునే ఆనందకర మైన అనుభూతి. ఇది సులభమైన, కష్టతర మైన శ్వాసప్రక్రియతో కూడుకున్నటువంటి పక్రియ. దీనిద్వారా శారీరక , మానసిక సమతౌల్యం ఏర్పడు తుంది. ఇది ఒక బహుముఖ ప్రజ్ఞానాన్నికలిగించే కార్యక్రమం. ఇందులో యోగాసనాలు, శ్వాస పక్రియ, యోగాకి సంబంధించిన జ్ఞానము. ఇంకా ధ్యానము పొందుపరుచబడి ఉంటాయి. శరీరం సౌష్టవంగా ఉండేందకు కూడా యోగా ఉపయోగపడుతుందిం. ఇది నేర్చుకునే విద్యార్థులకు తమను తాము ఇంటి వద్ద నే చేసుకోవచ్చు. ఇది క్రోతగా నేర్చుకునేవారికి,రోజు సాధన చేసుకునేవారికీ అన్నిరకముల వయసుల వారికి ఉపయోగ పడుతుంది. చేసేవారి జీవన విధానములో ఎన్నో గొప్ప మార్పులు చోటుచేసుకున్నాయి. దీర్ఘ కాలికమైన అనారోగ్యాల నుండి బయట పడ్డారు. నెర్చుకునే వ్యక్తులు వారి అనుభూతులని వివవరించారు. వారు ఎంతో సంతోషంగా, ఆతురత తగ్గి,ఓర్పు పెరిగి,కుశల బుద్ధి కలిగి, పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతున్నారు. ఇందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. యోగాలో ఉన్న అద్భుత మేమంటే యోగాసనాలు శరీరానికి ధృడత్వాన్ని, శక్తిని ఇస్తాయి. అందుకే పెద్దవారైన, చిన్నవారైన, ధృడంగాఉన్నవారైన,లేనివారైన ఆసనాలు వేయడానికి ఇష్టపడతారు. సాధన చేస్తున్న కొద్ది ఆసనాల వెనకాల ఉన్న అంతరార్ధం బాగా అవగాహనకు వస్తుంది. ఆసనంలో ఉంటూనే బాహ్య కరమైన శారీరక క్రమం నుంచి అంతరంగిక పరివక్రుత అనుభూతిలోకి వస్తుంది. యోగ ద్వారా గర్భిణుల ఆరోగ్యం కుదుట పడి, టెన్షన్‌ల నుంచి బటపడుతున్న తీరు చూస్తున్నాం. అలాగే ఎన్నోరకాల మానసిక రుగ్మతలకు యోగా ద్వారా పరిష్కారం దక్కుతోంది. యోగ మన జీవితంలోని అంతర్భాగమే. యోగ అనేది ఒక్కొక్క రకంగా అర్థమవుతుంది. యోగాలో ప్రధానమైనది ప్రాణాయామం. అనగా ఒకరి శ్వాస మీద పట్టు సాధించడం. ఇంకా శ్వాసను పీల్చే శక్తిని పెంచడం. సరైన శ్వాస పక్రియ శరీరంలోని అధిక ప్రాణవాయువును రక్తంలోనికి, మెదడులోనికి ప్రసరింపచేసి ప్రనసక్తిని పెంపొందిస్తుంది. ప్రాణాయామం అనేక యోగాసనాలు వేయటంలో దోహదపడుతుంది. ఈ రెండింటి సమ్మేళనము ప్రాణాయామం. యోగాసనాలు శరీరానికి మనస్సుకు స్వచ్ఛతను, వ్యక్తిగత అనుసాసనాన్ని ఇస్తాయి. ప్రాణాయామం మెళకువ మనలను లోతైన లేదా ఘాఢమైన ధ్యానములోనికి తీసుకువెళుతుంది. అందుకే విధిగా అంతా యోగాను అలవాటు చేసుకుంటే ఉత్తమమైన జీవన విధానం అలవడుతుంది.

## నేడు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ డే

అమరావతి,జూన్20(జై భీమ్ న్యూస్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవెన్యూ దినోత్సవ వేడుకలకు సిద్ధమైంది.. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలు నిర్వహించనుంది.. దీని కోసం జిల్లాకు 2 లక్షల రూపాయల చొప్పున రూ.52 లక్షలు రెవెన్యూ డేకు ప్రభుత్వం విడుదల చేసింది.. రెవెన్యూ డే సందర్భంగా ప్రతీ రెవెన్యూ జిల్లా కార్యాలయంలో వేడుకలు నిర్వహించనున్నారు.. రెవెన్యూ ఉద్యోగుల బాధ్యతలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు జరగనున్నాయి.. రెవెన్యూ దినోత్సవ వేడుకలపై రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. రేపు జరిగే రెవెన్యూ దినోత్సవాన్ని జయప్రదం చేయండి అంటూ పిలుపునిచ్చారు.. ప్రతి ఏటా జూన్ 20వ తేదీన అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో రెవెన్యూ దినోత్సవాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు.. ప్రజలకు, రైతులకు భూ సంబంధ అంశాలపై అవగాహన కల్పిస్తామని.. ప్రజలు, ప్రజాప్రతినిధుల నుండి సలహాలు స్వీకరిస్తామన్నారు.. ఇక, ఉత్తమ సేవలందించి ఉద్యోగ విరమణ చేసిన రెవెన్యూ ఉద్యోగులకు ఈ సందర్భంగా సన్మానం చేస్తామని పేర్కొన్నారు.. బాగా పని చేసిన రెవెన్యూ ఉద్యోగులను గుర్తించి కమేండేషన్ సర్టిఫికేట్ జారీ చేస్తాం.. రెవెన్యూ దినోత్సవంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సూచించారు.

# పాఠశాల స్థాయిలోనే యోగాకు ప్రణాళిక రావాలి

**పిల్లలకు యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభ్యం**
**ఆరోగ్యకరమైన సమాజానికి ఇది ఎంతో అవసరం**

**న్యూఢిల్లీ,జూన్20(జై భీమ్ న్యూస్):**

ఆరోగ్యవంతమైన సమాజం కోసం పాఠశాలస్థాయి నుంచే యోగాను అలవాటు చేయాలన్న డిమాండ్ ఉంది. ప్రైవేట్ పాఠశాలల్లో ఇప్పుడిప్పుడే దీనిని ఓ క్లాస్‌గా గుర్తించి అలవాటు చేస్తున్నారు. సరస్వతీ శిశు మందిర్ లాంటి వాటిలో ఇది తప్పనిసరిగా ఉంటోంది. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సి ఉంది. ఆట పాటలు, యోగాసనాలతో పిల్లల్లో మానసిక ఆరోగ్యం నింపేందుకు ముందుకు రావాల్సి ఉంది. క్రీడాంశాల్లో యోగగాను జోడించి అనేక ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి. ప్రతి ఏటా విద్యాశాఖ ఉపాధ్యాయులకు పాఠ్యాంశాలపై పట్టు సాధించేందుకు అవసరమైన వృత్తి నైపుణ్యాలను అందిస్తోంది. ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి మారిన పాఠ్యాంశాల ఆధారంగా బోధన తీరు మెరుగపడేలా చర్యలు తీసుకుంటుంది. ఎన్నో ఏళ్లుగా వ్యాయామ ఉపాధ్యా యులకు ఎలాంటి శిక్షణ తరగతులు లేవు. మారుతున్న కాలానుగుణంగా విద్యార్థుల ఆరోగ్యం, ఇతర అంశాలపై దృష్టిసారించలేక పోతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన విద్యాశాఖ వ్యాయామ ఉపాధ్యాయులకు నాలుగు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించింది. యోగా, ఆరోగ్యం, కరాటే, మానసిక అంశాలపై తర్ఫీదునిచ్చారు. విద్యార్థులకు ఆత్మస్థైర్యం పాఠాలు బోధించేలా చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు కరవయ్యాయి. ప్రార్థన చేసేందుకు స్థలం కొరత పీడిస్తోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది. ఏడాదిలో స్వాతంత్య, గణతంత్య వేడుకల సమయంలో తప్ప క్రీడా పోటీల ఊసేలేదు. ఆసక్తి ఉన్నా విద్యార్థుల్లో ప్రతిభ కనుమరుగవుతోంది. అప్పడప్పుడు మండల, జిల్లా స్థాయి పోటీలకు తప్ప రాష్ట్ర, దేశ స్థాయిలో గుర్తింపు కరవైంది. సగానికిపైగా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలుగా దర్శనమిస్తున్నాయి. ఫలితంగా ప్రతిభావంతులైన విద్యార్థులు ప్రాధాన్యం లేక నిరాశకు గురవుతున్నారు. ఇన్నాళ్లుగా ఈ అంశాలకు దూరమైన పిల్లలకు సంపూర్ణత చేకూర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. మానసిక వికాసం, శరీర దారుఢ్యంతోపాటు మెదడు చురుకుదనంతో ఉండేలా సమగ్ర నిరంతర మూల్యాంకనం విధానంలో భాగంగా వ్యాయామ విద్యను తప్పనిసరిగా అమలు చేయాలని నిర్ణయించారు. యోగా, ఆత్మరక్షణ కోసం కరాటే, క్రీడలు, ఆర్యోగంతో సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తు ను చక్కదిద్దుకుంటారు. ఆటలతోపాటు వ్యక్తిగత ఆరోగ్య పాఠాలు బోధించాలి. క్రీడల్లో ఉత్తేజపూరితంగా తర్ఫీదు ఇచ్చేలా శిక్షణ ఇవ్వాలి.. ప్రతి రోజు వ్యాయామ, ఆరోగ్య విద్యను అమలు చేసేందుకు ప్రణాళికలు చేపట్టాలి. యోగాకు ప్రతి రోజు ఓ పీరియడ్ కేటాయించాలని సూచిస్తున్నారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రోజువారీగా నిర్ణయించిన ప్రణాళికను అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలి. క్రీడా మైదానాలను సిద్ధం చేయాలని, బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్న డిమాండ్లు ఉన్నాయి. ఇతర దేశాల్లో బాల్య దశలోనే ఆరోగ్యం, మానసిక ఉల్లాసాన్ని అందిస్తున్నారు. మన దగ్గర ఆటలాడు కోవాలనే ఆసక్తి ఉన్నా ఆట స్థలం కరువే...ప్రతిభ ఉన్నా శిక్షకుడి సేవలు దూరమే...ఎలాంటి శిక్షణ లేకున్నా ఏకలవ్యులా పలు పోటీల్లో విద్యార్థులు సత్తాచాటుతున్నారు. సగానికిపైగా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ...మరికొన్నిటికి పోస్టుల మంజూరు లేదు...విద్యార్థుల్లో మానసిక పరిపక్వత లోపిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు ఆందోళన కల్గిస్తున్నాయి. క్రీడా మైదానాలు లేని చోట సమీపంలో అందుబాటు లో ఉన్న స్థలాలను ఎంపిక చేసుకుని తీసుకోవాలి. సగానికిపైగా ఖాళీలు ఉండటంతో వీటిని భర్తీ చేయాలి. క్రీడాకారుల ప్రయోజనం కోసం ఆట వస్తువులు, ఇతర వసతులు కోసం నిధులను కేటాయించాలి. విద్యాక మిటీ సభ్యులను భాగస్వాములను చేసి ప్రజా విరాళాలతో ముందుకుసాగేలా ప్రతిపాదనలు తయారు చేసుకోవాలి. ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ విద్య అమలు చేస్తున్నప్పటికీ ప్రాథమికస్థాయిలో లేకపోవడం అన్యాయమే. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను పకడ్బందీగా అమలు చేస్తుండగా ప్రైవేటు పాఠశాలల పరిస్థితి ఏంటనేది ప్రశ్నార్ధకమే. పలు పాఠశాలలకు క్రీడా వసతులు లేవు. పాఠశాలల గుర్తింపునకు ముందు కనీస వసతులు ఉంటేనే అనుమతి పత్రం ఇవ్వాలి. నిబంధనలు పాటించకుండానే అనుమతులు ఇవ్వడంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ప్రార్థన చేసుకునేందుకూ స్థలం లేకపోవడం గమనార్హం. ప్రైవేటు పాఠశాలల్లో కూడా వ్యాయమ విద్య పక్కాగా అమలు చేస్తే క్రీడా వెలుగులు అందుతాయి.



## విశాఖ తీరంలో యోగోత్సవం

**నేడు ప్రధాని మోడీ సమక్షంలో అంతర్జాతీయ యోగా**
**6 కిలోమీటర్ల పొడవున యోగా విన్యాసాలకు ఏర్పాట్లు**
**సుమారు పది వేల మంది పోలీసుల మోహరింపు**

**విశాఖపట్టణం,జూన్20(జై భీమ్ న్యూస్):**

ఈ నెల 21న విశాఖ వేదికగా జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల నిర్వహణకు రంగం సిద్ధం అయ్యింది. ప్రధాని మోడీ ఈ వేడుకలకు హాజరు కానుండడంతో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది. దాదాపు 5 లక్షల మందితో గిన్నిస్‌బుక్ రికార్డు నెలకొల్పేలా ఏర్పాట్లు చేశారు. అందుకే అంతర్జాతీయ యోగా సందర్భంగా ప్రభుత్వం విపరీత ప్రచారం చేస్తోంది. 26 కిలోమీటర్ల మేర సాగే ఈ వేడుకలకు సుమారు ఎనిమిది వేల బస్సుల్లో జన సమీకరణకు పూనుకుంటోంది. ఇప్పటికే ఈ యోగాంధ్ర కోసం విశాఖ సాగర తీరం మెత్తాన్ని భద్రతా కారణాల రీత్యా మూసివేశారు. అత్యంత అట్టహాసం, ఆర్భాటంతో యోగా దేను నిర్వహించి గిన్నిస్ బుక్‌లోకి ఎక్కాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. టిడిపి, బిజెపి, జనసేన రాష్ట్రంలో అధికారం చేపట్టిన ఏడాది తర్వాత యోగా పేరుతో విశాఖ కేంద్రంగా నిర్వహిస్తున్న ఈ భారీ యోగా డేకు భారీగా ప్రచారం చేపట్టారు. ఈ నేపథ్యంలో విశాఖ నగరం మీదుగా ప్రయాణాలు సాగించాలనుకునేవారు, రోజువారీ పనులకు ఇతర ప్రాంతాలకు వెళ్లే కార్మికులు చాలా మంది తమ ప్రయాణాలను గురువారం మానుకున్నారు. శనివారం ఐదు లక్షల మంది నగరానికి ఒకేసారి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందన్నది ఊహించుకుంటేనే భయంగా ఉందని అంటున్నారు. విఐపిలు ఆశీనులయ్యే కాళీమాత టెంపుల్ నుంచి పార్క్ హోటల్ వరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు కనిపిస్తున్నాయి. జనం యోగా చేసే ప్రాంతాల్లో టాయిలెట్లు, మంచినీరు, ఆహార ఏర్పాట్లను చేశారు. యోగాంధ్ర పేరుతో ఏర్పాట్లు, పది వేల మందితో పోలీస్ బలగాల మోహరింపు తదితరాలతో పరిపాలన అంతా సాగర తీరానికే రాష్ట్ర ప్రభుత్వం పరిమితం చేసింది. ట్రాఫిక్ డైవర్షన్ చేసి ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న ప్రధాని మోడీ శుక్రవారం సాయంత్రం విశాఖలోని ఐఎన్‌ఎస్ డేగాకు చేరుకోనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాయంత్రం ఆరు గంటలకు ఐఎన్‌ఎస్ డేగాకు చేరుకుంటారు. తూర్పునౌకాదళం గెస్ట్‌హౌస్‌లో ప్రధాని బస చేస్తారు. 21న ఉదయం 6.25 గంటలకు ప్రధానిని చంద్రబాబు రిసీవ్ చేసుకుంటారు. ఏడు గంటల నుంచి 8.30 గంటల వరకూ బీచ్‌రోడ్డులో జరిగే యోగా డే వేడుకల్లో అంతా పాల్గొంటారు. విశాఖపట్నం ఎయు కన్వెన్షన్ హాలు నుంచి విశ్వప్రియ ఫంక్షన్ హాలు వరకు యోగా వాక్‌థాన్ నిర్వహించారు. ఇందులో మంత్రులు డోలా వీరాంజనేయ స్వామి, సత్యకుమార్ యాదవ్, సవిత పాల్గొన్నారు. విశాఖ వేదికగా ఈ నెల 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రజలంతా స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని, సాగరతీరంలో సరికొత్త రికార్డు సృష్టించేందుకు సహకరించాలని మంత్రులు కోరారు. స్పెషల్ సిఎస్ ఎమ్‌టి.కృష్ణబాబు మాట్లాడుతూ.. మూడు దశల్లో యోగాపై పోటీలు నిర్వహించామని, 25 లక్షల మందికి సర్టిఫికెట్లు జారీ చేశామని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీల్లో 126 మంది విజేతలుగా నిలిచారని, వారంతా ప్రధాని, ముఖ్యమంత్రితో పాటు ప్రధాన వేదికలో యోగాసనాలు వేస్తారని పేర్కొన్నారు.

## పవన్ కళ్యాణ్ కనిపించారా

శ్రీసత్యసాయి,జూన్20(జై భీమ్ న్యూస్): వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏవేవో మాట్లాడిన పిఠాపురం పీఠాధిపతి ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కనబడటం లేదని వైసీపీ అధికార ప్రతినిధి, యాంకర్ శ్యామల విమర్శించారు. శ్రీ సత్యసాయిలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో 'డిప్యూటీ సీఎం' పవన్ కళ్యాణ్ ఎక్కడైనా కనిపించారా? అంటూ శ్యామల ప్లకార్డ్ ప్రదర్శించారు. పవన్ గురించి శ్యామల చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పవన్ కళ్యాణ్ సహా నటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణపై కూడా యాంకర్ శ్యామల హాట్ కామెంట్స్ చేశారు. 'రాష్ట్రంలో కూటమి నాయకుల గెలుపు కానే కాదు.. అంతా మాయ. మూడుసార్లు ఎమ్మెల్యేగా బాలకృష్ణ గెలిచినా.. హిందూపూర్‌లో అభివృద్ధి శూన్యం. హిందూపూర్‌లో డిగ్రీ కళాశాల లేని పరిస్థితి ఉంది, కేవలం బోర్డుకే పరిమితమైంది. బాలకృష్ణ సినిమా షూటింగ్‌లో బిజీ, ఆరు నెలలకు ఒకసారి హిందూపూర్ వస్తారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏవేవో మాట్లాడిన పిఠాపురం పీఠాధిపతి ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కనబడటం లేదు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు ఎక్కడైనా కనిపించారా?' అంటూ శ్యామల ప్లకార్డ్ ప్రదర్శించారు.

## యోగాతో...ఆరోగ్యమే మహా భాగ్యం

**హైదరాబాద్,జూన్20(జై భీమ్ న్యూస్):**

ఆరోగ్యమే మహాభాగ్యం' అన్నారు పెద్దలు. శరీరం ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో సుఖం, సంతోషం, సమృద్ధి సాధ్యం. దీనికి ఆర్థిక ఆరోగ్యమూ ఎంతో ముఖ్యం. యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జూన్ 21, అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో ప్రపంచమంతా ఏటా ఈ కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నారు. యోగాలో ఒక ఆసనాన్ని సాధన చేయాలంటే ఎంతో శ్రద్ధ, క్రమశిక్షణ అవసరం. ఒక్క రోజు సాధనతో పరిపూర్ణత రాదు. ఇది నిరంతర అభ్యాసం. ఇలా చేయడం వల్ల దీర్ఘకాలంలో గణనీయమైన ఆరోగ్యాన్ని సృష్టించవచ్చు. యోగా సాధనలో మనసు, శరీరం సమతుల్యంగా ఉండాలి. అప్పుడే ఆరోగ్యం సాధ్యం.యోగాలో ఒక ఆసనాన్ని పరిపూర్ణంగా చేయాలంటే ఓపిక అవసరం. ఒక్క రోజులోనే శరీరం ఆ ఆసనానికి అనువుగా మారదు. మనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు యోగా, ధ్యానం ఎంతో తోడ్పడతాయి. కష్టమైన ఆసనాల్ని వేసినప్పుడు వచ్చిన సంతృప్తి, మనల్ని ధైర్యవంతులుగా మారుస్తుంది. అదే విధంగా మన మీద మనకు విశ్వాసం అవసరం. యోగా ఒత్తిడిని తగ్గించడంలో సాయం చేస్తుంది. ప్రాణాయామం, ధ్యానం వంటివి మనసును ప్రశాంతంగా ఉంచుతాయి. ఆర్థిక జీవితంలోనూ ఒత్తిడిని ఎదుర్కోవడం కీలకం. ఈ సమయంలో ప్రశాంతంగా ఆసనాలు వేయడం అవసరం.

## కెసిఆర్ హయాంలో మరో అక్రమం

**సిఎం, మంత్రుల ఆదాయపన్ను చెల్లింపులు**
**ప్రత్యేకంగా 917 జీవో విడుదల**

**హైదరాబాద్,జూన్ 20(జై భీమ్ న్యూస్):**

బిఆర్ఎస్ హయాంలో జరిగిన మరో అక్రమం వెలుగులోకి వచ్చింది. సలహాదారులకు సంబంధించిన ఐటి చెల్లింపును ప్రభుత్వ ఖజానానుంచే చేయడం బయటపడింది. ఆనాటి సిఎం కెసిఆర్ ఆదేశాలతో ప్రత్యేక జీవో విడుదల చేశారు. ఎక్కడైనా ఉద్యోగికి ప్రభుత్వం లేదా పనిచేస్తున్న సంస్థ జీతం ఇస్తుంది. దానిపై కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను విధిస్తుంది. కానీ కేసీఆర్ గవర్న్ మెంట్ లో ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ సలహాదారులకు జీతం ఇవ్వడంతోపాటు వారు కట్టాల్సిన ఐటీని కూడా ప్రభుత్వమే కట్టడం హాట్ టాపిక్ గా మారింది. ఇందుకోసం బీఆర్ఎస్ అధినేత, అప్పటి సీఎం కేసీఆర్ సర్కారు ఏకంగా ఓ జీవోనే జారీ చేసింది. ఆ జీవోను రహస్యంగా ఉంచడం గమనార్హం. 2016 మార్చి 25వతేదీన జీఓ ఆర్టీ నంబరు 917 ను రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. దీని ప్రకారం ప్రజాధనంతో సీఎం, మంత్రుల ఐటీ చెల్లింపులకు ప్రజాధనాన్ని వెచ్చిస్తూనే ఉన్నారు. నిధుల కొరతతో నీరసించినా.. సీఎం, మంత్రులు, సలహాదారుల ఐటీ మాత్రం ప్రభుత్వం కడుతూనే ఉంది. 2015-16 వ సంవత్సరానికి గాను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి సలహాదారులు, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆదాయపు పన్ను కింద రూ.22.51లక్షలు జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ చెల్లించింది. 2016వ సంవత్సరంలో అప్పటి సీఎం కేసీఆర్ ఆదాయపు పన్ను కింద రూ. 15.39 లక్షలు వెచ్చించారు.అప్పటి ప్రభుత్వ సలహాదారులు ఆర్ విద్యాసాగర్ రావు రూ.79 వేలు, ఏకే గోయల్ రూ.2.5 లక్షలు, ఎం రామ లక్ష్మణ్ కు రూ.93వేలు, బీవీ పాపారావుకు రూ.24వేలు, కేవీ రమణాచారికి రూ. రూ.27 లక్షలు, జీఆర్ రెడ్డికి రూ.75 వేలు, అప్పటి ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఐటీ చెల్లింపులకు రూ. 1.6 లక్షల ప్రజాధనాన్ని రాష్ట్రప్రభుత్వం వెచ్చించింది. ఇతర రాష్ట్రాల్లో సీఎం, మంత్రులు, సలహాదారుల ఐటీ చెల్లింపులు ప్రజాధనంతో చేయడం లేదు. తెలంగాణలోనే ఇది ఇంప్లిమెంట్ కావడం గమనార్హం. మంత్రుల ఐటీ చెల్లింపులు చేయరాదని హర్యానా, మధ్య ప్రదేశ్, పంజాబ్, ఛత్తీస్ ఘడ్, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాలు నిర్ణయించాయి. దీంతో మంత్రులు, సీఎం వారి ఐటీని వారి సొంత డబ్బుతో చెల్లిస్తున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# గంజాయి, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి





**జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, వాటి భారీన పడి భావి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ మాట్లాడుతూ డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం ప్రపంచానికి సామాజిక సమస్యగా పరిణమించిందన్నారు. దేశ అభివృధిలో చోదక శక్తిగా నిలిచే యువత డ్రగ్స్, ఆల్కహాల్, మాదక ద్రవ్యాల మత్తులో చిక్కుకొని తమ శక్తి సామర్థ్యాలు నిర్వీర్యం చేసుకుంటున్నారని అన్నారు. డ్రగ్స్ మాదక ద్రవ్యాల దుర్వినియోగంతో యువత వినాశనకరంగా మారుతుందని, యువతపై ఉన్న ఆశలు, ఆకాంక్షలు కన్న కలలు విచ్ఛిన్నమై కుటుంబాలలో ఆనందకరమైన జీవితానికి అవరోధం కావడం శోచనీయమన్నారు. ఐరాస ప్రపంచ డ్రగ్స్ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా జరపాలని 1987 నుండి ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం అరికట్టేందుకు సభ్యదేశాల ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీచేస్తూ మాదక ద్రవ్యాల మహమ్మారికి వ్యతిరేకంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం, రవాణా వల్ల ఏర్పడే దుష్ఫలితాల పట్ల ప్రజలకు పౌరసమాజానికి అవగాహన చైతన్యం కలిగించడం ముఖ్య ఉద్దేశమన్నారు. జూన్ 26 న నిర్వహించే అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక అవగాహన వారోత్సవాలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటం జరిగిందని, అందుకు గాను సమావేశాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాధక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక అవగాహన వారోత్సవాలు అనగా 20.06.2025 మొదలుకొని 26.06.2025 కార్యక్రమాల నిర్వహణ గురించి చర్చించారు. అందులో భాగంగా మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక అవగాహన జిల్లా కమిటీ సభ్యులు పోస్టర్ ఆవిష్కరి%శీ%చడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, నార్కోటిక్స్ డిఎస్పి సైదులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, సామాజిక కార్యకర్త ఈవి. శ్రీనివాసరావు, ఎఫ్ ఆర్ ఓ రవికృష్ణ, హెూప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఆచార్య, హెల్పింగ్ హ్యాండ్ డి అడిక్షన్ కేంద్రం రాము, తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారి బోనాలు తాత్కాలికంగా వాయిదా

**రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రకటన**
**రాజకీయ విభేదాలను అమ్మవారికి ముడిపెట్టి ఇబ్బందులు సృష్టిస్తారనే నిర్ణయం**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

ప్రతిష్టాత్మకంగా వరంగల్ భద్రకాళి అమ్మవారికి బోనాలు నిర్వహించేందుకు గతంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. అయితే, ఇటీవల భద్రకాళి బోనాలకి సంబంధించి కొంతమంది నుంచి అభ్యంతరాలు వెలువడిన నేపథ్యంలో, పలు మాధ్యమాల్లో ఈ విషయంపై తప్పుడు వార్తలు ప్రచురితమైన దృష్ట్యా, ఈ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయాలని అనుకున్నట్టు స్పష్టం చేశారు. ప్రస్తుతం స్థానికంగా నెలకొన్న రాజకీయ విభేదాలను... పవిత్రమైన అమ్మవారికి ముడిపెట్టి కొంతమంది ఉద్దేశపూరితంగా ఇబ్బందులు సృష్టిస్తారమో అని... ఈ కార్యక్రమంలోకి అసాంఘిక శక్తులను ప్రేరేపించి గొడవలు సృష్టిస్తారన్న అనుమానంతో తాత్కాలికంగా బోనాలు నిర్వహణ రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. కాగా, భద్రకాళి అమ్మవారి టెంపుల్ పరిధిలో శాఖాహార బోనాలే ఉంటాయని స్థానిక ఈఓ, వేదపండితులు, ప్రభుత్వం పలుమార్లు పునర్ఘాటించారని అన్నారు. ఆగమ శాస్త్రం ప్రకారమే, వేద పండితుల నిర్ణయం మేరకు భద్రకాళి టెంపుల్ లో నిర్వహించాలని అనుకున్నమాన్నారు. అయితే, కొంతమంది మాంసాహారంతో బోనాలు నిర్వహిస్తున్నట్టు చెప్పడంతో ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్ళాయని చెప్పారు. రాజకీయాల కోసం భక్తుల మనస్సుల్లో తప్పుడు భావాలు నింపడం సహేతుకం కాదన్నారు. ఈ మేరకు శు క్రవారం మంత్రి సురేఖ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. 22వ తారీఖు భద్రకాళి అమ్మవారి టెంపుల్ లో నిర్వహించాలన్న బోనాలను తాత్కాలికంగా రద్దు చేయాలని భావించినట్టు వివరించారు. స్థానిక ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని... భక్తులకి ఎటువంటి ఇబ్బందులు కలగొద్దని ఈ నిర్ణయం తీసుకున్నామని, భద్రకాళి అమ్మవారి బోనాల నిర్వహణపై సంప్రదింపులు జరిపిన అనంతరం భవిష్యత్ కార్యాచరణ ప్రకటించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా భక్తులకు తెలియజేయదలచినది. అమ్మవారి పట్ల నిష్కల్మషమైన భక్తి, సంప్రదాయాల పరిరక్షణ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. కొంతమంది ప్రచారం చేసిన సమాచారం వల్ల ఏర్పడిన అపోహలకు తావులేదన్నారు. భద్రకాళి అమ్మవారి విశిష్టతను పెంపొందించేందుకు, ప్రభుత్వం వేద పండితుల సలహా మేరకు, ప్రజాప్రతినిధుల సూచనల ఆధారంగా తగిన సమయంలో బోనాలను వైభవంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉందన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

**కేయూ కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ రమణ..**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



రోజురోజుకు పెరిగిపోతున్న పర్యావరణ సమస్యలను అధిగమించేందుకు ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని కేయూ కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమణ ఉద్ఘోదించారు. శుక్రవారం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై ప్రాజెక్టు వర్క్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వచ్ఛందంగా మొక్కలను స్వీకరించి ఉచితంగా అధ్యాపకులకు తోటి విద్యార్థులకు అందజేసి పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు విద్యతోపాటు సామాజిక, పర్యావరణ సమస్యలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. మానవ మనుగడకు పర్యావరణ పరిరక్షణ దోహదపడుతుందన్నారు. చెట్ల పెంపకాన్ని ప్రతి ఒక్కరు విధిగా భావించాలని కోరారు. ఇంజనీరింగ్ విద్యార్థులు కళాశాల అధ్యాపకులకు మొక్కలను పంపిణీ చేయడం అభినందనీయమని చెప్పారు. అలాగే విద్యార్థులు మొక్కలను నాటడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగధిపతి డాక్టర్ చాడా రాధికా రెడ్డి మాట్లాడుతూ.. కళాశాల ఆవరణలో విద్యార్థులు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటారు అని చెప్పారు. ఈ విద్యార్థులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రాధిక రెడ్డితో పాటు సూపరింటెండెంట్ బొల్లెపాక ప్రభాకర్, డాక్టర్ సంగాల ఎఫ్రాామ్ రాజ్, ఈసీఈ రెండో ఏడాది విద్యార్థులు ఏ. సాయిసుధా, సిహెచ్. రక్షిత, ఎస్ శార్వాణి తదితరులు పాల్గొన్నారు.

# 23 నుంచి బాలల సంరక్షణ కేంద్రాల తనిఖీ

**బాలల సంరక్షణ కేంద్రాలు కనీస ప్రమాణాలు పాటించాలి**
**అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాలు (చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్) కనీస ప్రమాణాలు పాటించాలనీ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఏ వెంకట రెడ్డి అన్నారు, శుక్రవారం రోజున కలెక్టరేట్ మినీకాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులతో సమన్వయ, సమీక్షా సమావేశం బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సీహెచ్ అవంతి అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా హాజరైన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు ఆశ్రయం పొందుచున్న బాల బాలికలకు వసతి, భోజనం, విద్యా, వైద్యంతో పాటు సరైన వసతులు కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోబోయే చర్యల గురించి వివిధ శాఖల టోల్ ఫ్రీ నంబర్లను డిస్ప్లే చేయాలని సూచించారు. జూన్ 23 నుండి 30 వరకు వరకు జిల్లాలోని ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను అదనపు కలెక్టర్, ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ చేయనున్నట్లు తెలియచేసారు. ఈ లోగా ఆయా సంస్థలు, కొత్తగా ఏర్పాటు చేయబోయే సంస్థలకు వారి కనీస ప్రమాణాలు సంతృప్తికరంగా ఉండాలని, లేనిచో ఇన్స్పెక్షన్ కమిటీ ఇచ్చే నివేదిక ప్రాతిపదికపై తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. సంస్థలకు సంబంధించిన భవనాల ఫిట్నెస్,వాటర్ ప్యూరిఫికేశన్,శానిటేషన్ సర్టిఫికెట్స్ సంబంధిత శాఖల నుండి తీసుకోవాలని, సీజన్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు మాట్లాడుతూ హెల్త్ ప్రొఫైల్స్ కు సంబంధించిన ఫార్మాట్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో రూపొందించి అన్ని సంస్థలు ఒకే విధంగా హెల్త్ ప్రొఫైల్స్ నిర్వహించుటకు సులువుగా ఉండే విధంగా తగు చర్యలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖల సూచనలతో రూపొందించుకొని అందుబాటులో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంబంధిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి బాలల సంరక్షణ కోసం చర్యలు తీసుకావాలని అన్నారు. డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల అధికారులకు సమాచారం అందించి బాలల సంరక్షణ కేంద్రాల బాల బాలికలకు హెల్త్ ప్రొఫైల్ నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సీహెచ్ అవంతి, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక,శిశు గృహ ఇన్చార్జి మేనేజర్ ఏ మాధవి, జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, సిస్టర్ జెస్సీ సిరియాక్, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**హనుమకొండ చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో నిర్వహించే వేడుకలో పాల్గొంటున్న జిల్లా కలెక్టర్, అధికారులు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జూన్ 21( శనివారం) రోజున అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో శనివారం ఉదయం 6 గంటలకు హనుమకొండలోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో ఈ వేడుకలను అధికారులు నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ఇతర జిల్లా అధికారులు పాల్గొంటారు. ఈ వేడుకలో ఔత్సాహికులు, యోగా సాధకులు పాల్గొనాలని అధికారులు ఆహ్వానించారు.

## నూతన కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన పింగిళి కళాశాల ప్రిన్సిపాల్‌తో అధ్యాపక బృందం

**ప్రొఫెసర్ బి.చంద్రమౌళి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలను స్వీకరించిన స్నేహ శబరీష్ ను పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి, కళాశాల అధ్యాపక బృందం నిన్న సాయంత్రం కలెక్టరేట్ లో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి పుష్ప గుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కళాశాలలో జరుగుతున్న వివిధఅభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ కు వివరించి కళాశాలకు ఆహ్వానించగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి.సుహాసిని, అధ్యాపకులు డా. రామకృష్ణారెడ్డి, డా.రేణుక తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి






**పాఠశాలల్లో డ్రాప్ అవుట్‌లను తగ్గించేందుకు కృషి చేయాలి**
**విద్యార్థుల సంఖ్య పెంచి, పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలి**
**నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలి**
**ఎప్పటికప్పుడు ప్రైవేటు ఆస్పత్రులపై తనిఖీలు నిర్వహించాలి**
**ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలీవరీలు ప్రోత్సహించాలి**
**అధికారులు ప్రజలకు నేరుగా అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించాలి**
**ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం నిధులను వినియోగించుకోవాలి**
**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**
**జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సహకార, మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**

వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్

మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరంగల్ జిల్లా 'దిశా' (జిల్లా అభివృద్ధి సహకార, మానిటరింగ్ కమిటీ) సమావేశంలో పాల్గొన్న దిశా కో చైర్మన్ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలతోపాటు రాష్ట్ర ప్రభుత్వ పథకాల పురోగతిపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు అందజేయడంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం నిధులను వినియోగించుకోవాలన్నారు. విద్యాశాఖ ద్వారా ప్రభుత్వ బాలికల పాఠశాలలో బాత్ రూమ్ ల నిర్మాణం చేపట్టి, ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు డ్రాప్ అవుట్‌లను తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచి, పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెరిగేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని ఎంపీ సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. డాక్టర్ కోర్సు చేసినవారిని ఆసరాగా చేసుకొని కొందరు వైద్య వ్యాపారం చేస్తున్నారని అన్నారు. ఎప్పుడైన వైద్యం వికటించి ఎవరి ప్రాణాలమీదికైనా వస్తే చూసుకుందాంలే అన్నట్లుగా కాకుండా ఎప్పటికప్పుడు ప్రైవేటు ఆస్పత్రులపై తనిఖీలు నిర్వహించాలని వైద్య అధికారులకు ఎంపీ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలు ప్రోత్సహించాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. నార్మల్ డెలివరీలు జరిగేలా గర్భిణులకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్‌ను గ్రామ స్థాయిలోనే నిర్వహించాలన్నారు. ట్రాన్స్ జెండర్ల సమస్యలను పరిష్కరించాలన్నారు. వారి పట్ల ఉన్న వివక్షను పోగొట్టేందుకు, వారు సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు వారికి సాయం అందించాలన్నారు. గుర్తింపు కార్డులతో పాటు ప్రత్యేక పథకాలను అమలు అయ్యేవిధంగా చూడాలన్నారు. సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించి రైతులను ప్రోత్సహించాలని ఎంపీ సూచించారు. అందుకు అవగాహన కార్యక్రమాలు, శిక్షణా శిబిరాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో వరి సాగుతో పాటు ఇతర ఉత్పత్తులపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అధికారులు ప్రజలకు నేరుగా అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు.

## చంద్రబాబును చర్చలకు పిలుస్తా: రేవంత్

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్



రాజకీయంగా చచ్చిపోయిన బీఆర్ఎస్ గోదావరి నీళ్ల వివాదాన్ని పట్టుకుని మళ్లీ బతకాలని చూస్తోందని రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన ఇష్టాగోష్టిలో వ్యాఖ్యానించారు. హైకమాండ్‌తో చర్చల కోసం ఢిల్లీకి వచ్చిన ఆయన హైదరాబాద్ తిరుగు పయనం అయ్యే ముందు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. చంద్రబాబు బనకచర్ల విషయంలో నేరుగా కేంద్రంతో సంప్రదింపులు జరిపుతున్నారని.. ప్రైమరీ ఫీజుబులిటీ రిపోర్టు కూడా ఇవ్వడంతోనే సమస్యలు వచ్చాయన్నారు. కేంద్రం వద్దకు వెళ్లే ముందు తెలంగాణతో చర్చలు జరిపి ఉంటే సమస్యలు వచ్చేవి కావన్నారు. ఈ అంశంలో తామే ఓ అడుగు ముందుకేస్తామని.. ఏపీ ప్రభుత్వాన్ని చర్చలకు పిలుస్తామన్నారు. 23వ తేదీన కేబినెట్ సమావేశం ఉందని.. అప్పుడు నిర్ణయం తీసుకుంటామన్నారు. కేబినెట్ భేటీ తర్వాత ఏపీ సీఎంను బనకచర్ల విషయంలో చర్చలకు పిలిచే అవకాశాలు ఉన్నాయి. దిగువ రాష్ట్రమైన ఏపీకి హక్కులు ఉన్నాయని చంద్రబాబు అంటున్నారని.. అవే హక్కులు తెలంగాణకు ఉంటాయన్నారు. బనకచర్ల పేరు, అంచనాలు మారాయని గతంలోనే .. 2016, 2018లో చంద్రబాబు ప్రభుత్వం రెండు జీవోల ద్వారా గోదావరి నీటిని తరలించే ప్రక్రియ ప్రారంభించిందన్నారు. దీనిపై వ్యాప్కోస్ కూడా నివేదిక ఇచ్చిందని గుర్తు చేశారు. అప్పుడు కేసీఆర్ సీఎం, హరీష్ రావు నీటి పారుదల మంత్రిగా ఉన్నారన్నారు. బనకచర్లపై చర్చల విషయంలో విమర్శలు వచ్చినా పట్టించుకోనని.. చర్చల ద్వారా పరిష్కరించుకుంటామన్నారు.

## తొలి సారీ నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై పీడీ యాక్ట్




వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్

రాష్ట్రంలో తొలి సారి నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై వరంగల్ పోలీస్ కమిషనర్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులతో పాటు కాలం తీరిన పురుగు మందులను విక్రయించిన వరంగల్ మట్టేవాడ ఇరుకుళ్ళ వేద ప్రకాష్ పై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ గోపి నిందితుడికి పరకాల జైలులో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు మరో ఆరుగురు నిందితులతో కలసి ఒక ముఠా ఏర్పడి.. కాలం తీరిన పురుగు మందులను ఫర్టిలైజర్ డీలర్ల నుండి తక్కువ డబ్బుకు కొనుగోలు చేయడం తో పాటు నకిలీ విత్తనాలు, పురుగు మందులను రైతులకు విక్రయిస్తూ మట్టెవాడ పోలీసులకు గత నెల ఏప్రిల్ 7వ తారీఖున నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ ముఠా నుండి పోలీసులు సుమారు 49 లక్షల52 వేల రూపాయల విలువ గల నకిలీ విత్తనాలు, పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుడు మరో మరో మారు నెల 26వ తారీఖున నకిలీ పురుగు మందులు విక్రయిస్తుడడంతో మట్టెవాడ పోలీసులు మరో మారు అరెస్ట్ చేసి అతని నుండి 11వేల రూపాయల విలువ నకిలీ పురుగు మందులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై మరో కరీంనగర్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు అయినట్లు సీపీ వెల్లడించారు. రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు, పరుగు మందులను విక్రయిస్తే పీడీ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయబడుతుందని.. అలాగే ఎవరైనా విక్రయిస్తే7799848333 నంబర్ కు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## కొత్త ఆర్సీసీ రిటైనింగ్ వాల్ నిర్మాణం

నాచారం : (జై భీమ్ న్యూస్)

అంబేద్కర్ నగర్ నుండి కార్తికేయ నగర్ కు వెళ్లే దారిలో నాచారం పెద్దనాలపై కొత్తగా నిర్మించిన వంతెన నిర్మాణ సమయంలో నాలా పక్కనే ఉన్న పోచమ్మ గుడి ముందున్న నాలా యొక్క రిటైనింగ్ వాల్ కూలిపోవడం జరిగింది. కూలిన రిటైనింగ్ వాల్ స్థానంలో ఆర్సీసీ రిటైనింగ్ వాల్ నిర్మించడం జరిగింది.రాబోయే బోనాల పండుగను దృష్టిలో ఉంచుకొని గుడి చుట్టూ ఏర్పడ్డ గుంతలను పూడ్చి చుట్టూ సిమెంట్ ఫ్లోరింగ్ చేయాలని అధికారులకు కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ సూచించారు.పండుగ లోపల వంతెన ఇరువైపులా రోడ్లు పూర్తి చేయాలని వంతెన పై నుండి రాకపోకలు ప్రారంభమయ్యేలా చూడాలని అధికారులకు తెలిపారు.ఈ బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ కట్ట బుచ్చన్న గౌడ్ మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.



## ఈరోజు అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

జాతీయ సేవా పథకం, కాకతీయ యూనివర్సిటీ అద్వర్యంలో జూన్ 21 (శనివారం) ఉదయం 6.00 గంటలకు, విశ్వవిద్యాలయ క్రీడా ప్రాంగణంలో "అంతర్జాతీయ యోగా దినోత్సవం" నిర్వహిస్తునట్టు, ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిదిగా, గౌరవతిదిగా రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం విచ్చేస్తారని, విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొనాలని విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

## నేర పరిశోధనలో సీసీ కెమెరాలు కీలకం

**ఎస్ఐ. ఐ.వెంకటేష్**

కన్నాయిగూడెం. జై భీమ్ న్యూస్



ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలో ఎస్ఐ ఇనిగాల వెంకటేష్ చొరవతో బుట్టాయగూడెం ప్రధాన రహదారిలో సీసీ కెమెరాలను ఎర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర చాల కీలకమని, మీ పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వలన అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు,సహాయపడుతయని,నేర పరిశోధనలలో కనిపించని నాలుగవ సింహం ల ప్రమాదాలు చేసి పారిపోయే వారిని గుర్తించేందుకు సీసీ కెమెరాల పాత్ర చాలా కీలకమని,సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు వచ్చి ప్రతి గ్రామంలో, ప్రధాన కూడల్లలో,కిరాణ షాపుల ముందు సీసీ కెమెరాలు ఎర్పాటు చేయడానికి,మండల ప్రజలు, యవత,వ్యాపారస్తులు సహకరించాలని తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణ చేస్తున్న వారిపై కేసు నమోదు

**కమలాపూర్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ**

వరంగల్ జై భీమ్ ప్రైమ్ న్యూస్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమ్మదగిన సమాచారం మేరకు ఇన్స్పెక్టర్ హరికృష్ణ సిబ్బందితో విలాసాగర్ గ్రామానికి చెందిన వేల్పుల కుమార్, ముంజల రాజేష్, బావు రాజయ్య అను వారు ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తుండగా ఉప్పల్ వద్ద మూడు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఈ.హరికృష్ణ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కమలాపూర్ తెలిపారు.

## ఆపరేషన్ రోప్ సత్ఫలితాలను ఇస్తోంది

**సీవీ ఆనంద్**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి చేపట్టిన 'ఆపరేషన్ రోప్' కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తోందని సీవీ ఆనంద్ వెల్లడించారు. ఆయన ట్రాఫిక్ నియంత్రణలపై శుక్రవారం సమీక్ష నిర్వహించారు. 'రోజుకు 91 లక్షల వాహనాలు తిరుగుతున్నాయి. విఐపి, విడబ్ల్యూఐపిల కోసం ట్రాఫిక్ సిస్టమ్ ఏర్పాటు చేశాం. హై కెమెరాలు, డ్రోన్లు ద్వారా ఒకే రూట్లో భారీ వాహనాలను ఏరియల్ వ్యూలో చూసి మాన్యువల్గా సిగ్నలింగ్ వినియెగిస్తున్నాం' అని తెలిపారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ఈనెల 20న కేయూలో బోధ నేతర ఉద్యోగుల సంఘాల ఎన్నికలు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



కాకతీయ విశ్వవిద్యాలయ బోధనేతర ఉద్యోగుల (నాన్ గెజిటెడ్, నాల్గవ తరగతి ఉద్యోగుల) సంఘాల ఎన్నికలు జూన్ 20 వ తేది (శుక్రవారం) ఉదయం 11.00 గంటల నుంచి 2.00 గంటల మధ్య ప్రశాంతంగా ముగిసినట్టు, ఎన్నికల అధికారి, పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు, క్యాంపస్, సుబేదారి కాలేజీల, కొత్తగూడెం యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ, ఖమ్మం పి.జి. కాలేజీ ఉద్యోగులు పాల్గొన్నారు అని, జూన్ 21 వ తేది (శనివారం) ఉదయం 11.00 గంటలకు విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో నాన్ గెజిటెడ్ ఉద్యోగుల, యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ కార్యాలయంలో నాల్గవ తరగతి ఉద్యోగుల ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుంది అని తెలిపారు. నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘంలో అద్యక్ష పదవి కి బి. నవీన్ కుమార్, జి.నిరంజన్, ఉపాధ్యక్ష పదవి కి మహమూద్ యూనస్, పి.భాస్కర్, జనరల్ సెక్రటరీ పదవి కి వి. తిరుపతి, సయ్యద్ అక్రం, జాయింట్ సెక్రటరీ (ఆర్గనైజింగ్) పదవి కి ఎ.సతీష్ బాబు, బి. రాజు, జాయింట్ సెక్రటరీ (ఆర్గనైజింగ్ మహిళా) పదవి కి బి. కృష్ణ వేణి, ఘౌసియా బేగం, %ఎష్ట్ర%.దేవమ్మ, జాయింట్ సెక్రటరీ (రిక్రియేషన్) పదవి కి జి.మధుకర్, టి. ప్రభాకర్, పి. సుశీల్, ట్రెజరర్ పదవి కి సిహెచ్. ప్రవీణ్ కుమార్, టి. దామోదర్ లు బరిలో ఉన్నట్టు, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘంలో అద్యక్ష పదవికి పి.గుమ్మయ్య, మెహమూద్ నిజాముద్దీన్, జాయింట్ సెక్రటరీ (ఆర్గనైజింగ్) పదవి కి మహేమ్మద్ వలిపాష, టి. రాజేశ్వర్, జాయింట్ సెక్రటరీ (రిక్రియేషన్) పదవి కి ఎన్.ఐలయ్య, పి.వేణు, ట్రెజరర్ పదవి కి టి తిరుమల్ సింగ్, పి. రామనాధం లు బరిలో ఉన్నట్టు తెలిపారు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ గా పి. శ్రీధర్ వ్యవహరించగా, వివిధ కళాశాల పోలింగ్ కేంద్రాలలో సహాయ రిజిస్ట్రార్ లు పోలింగ్ ఆఫీసర్ లు గా వ్యవహరించినట్టు, పర్యవేక్షలు కే. శ్రీనివాస్, నాన్ టీచింగ్ సెక్షన్ సిబ్బంది పాల్గొనట్టు ఆచార్య రాజేందర్ తెలిపారు.

# తెలంగాణ పోలీస్ అకాడెమీలో 53 మంది పోలీస్ శిక్షణ ముగింపు కార్యక్రమం








**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ పోలీస్ అకాడమీలో ఈరోజు సాయంత్రం జరిగిన 53 మంది బ్రాస్ బ్యాండ్, బిగులర్ పోలీస్ కానిస్టేబుల్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జితేందర్ ఐపీఎస్ హాజరైనారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ఐపీఎస్ మాట్లాడుతూ ఈ బ్రాస్ బ్యాండ్ అధికారులు ఇచ్చిన ప్రదర్శన చాలా అత్యున్నతంగా ఉన్నదని భవిష్యత్తులో రాష్ట్రంలో బెస్ట్ బ్యాండ్ గా గుర్తింపు పొందుతారని ప్రశంసించారు. రాబోయే ఆగస్టు 15 లేదా రిపబ్లిక్ డే మరియు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భాలలో ఈ శిక్షణ పొందిన టీమ్ ద్వారా ప్రదర్శనలు ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. గతంలో 10 పోలీస్ యూనిట్స్ ఉండేవని రాష్ట్ర విభజన తర్వాత 29 యూనిట్లు ఉండటంవల్ల బ్రాస్ బ్యాండ్ టీమ్స్ తక్కువగా ఉన్నాయని అకాడమీ డైరెక్టర్ శ్రీమతి అభిలాష బిస్త్ ఐపీఎస్ ముందుచూపుతో ఇటువంటి నాలుగు నెలల శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం చాలా గొప్ప విషయమని కొనియాడారు. రిపబ్లిక్ డే, ఆగస్టు 15 లాంటి దినోత్సవాలలో కవాతును నడిపించేది బ్రాస్ బ్యాండ్ టీమ్స్ అని వారి ప్రాముఖ్యతను తెలియజేశారు. గత నాలుగు నెలలుగా తెలంగాణ పోలీస్ అకాడమీలో రాష్ట్రంలోని వివిధ యూనిట్ల నుండి దాదాపు 53 మంది హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్, హోమ్ గార్డ్స్ అధికారులు కఠినమైన శిక్షణ పొందినారు. ఈ శిక్షణలో అధికారులు రకరకాల మ్యూజికల్ ఇంస్ట్రుమెంట్స్ క్లారినెట్, డ్రమ్స్, ట్రంపెట్, ఫ్రెంచ్ హార్న్ మరియు ట్రాంబోన్ లలో వీరికి హెడ్ కానిస్టేబుల్ వెంకటస్వామి, సురేష్ అసిస్టెంట్ డ్రిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు ఆర్మీ నుండి అధికారులు గత నాలుగు నెలలుగా శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆరు మందికి డిజిపి పురస్కారాలు అందజేశారు. వారి ప్రదర్శన తిలకించిన తర్వాత సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ఐపీఎస్, డిజిపి జితేందర్ వారి ప్రదర్శనకి మెచ్చి క్యాష్ రివార్డ్స్ ప్రకటించి అందజేశారు. ఒక్కో ట్రైనీకి రెండు వేల రూపాయలు, ఇన్స్ట్రక్టర్ లకు ఆరు మందికి ఐదు వేల రూపాయల చొప్పున క్యాష్ రివార్డ్స్ అకాడమీ డైరెక్టర్ ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథి డాక్టర్ జితేందర్ ఐపీఎస్ డీజీపీ మరియు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఐపీఎస్ ని అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ఐపీఎస్ అకాడమీ తరపున మోమెంటోస్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిజిపి జితేందర్ ఐపీఎస్, తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ఐపీఎస్, మరియు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఐపీఎస్, అకాడమీ జాయింట్ డైరెక్టర్ డి. మురళీధర్ ఐపీఎస్, డిప్యూటీ డైరెక్టర్లు ఎన్. వెంకటేశ్వర్లు, శ్రీదేవి, అసిస్టెంట్ డైరెక్టర్లు ఇతర అకాడమీ సిబ్బంది, ట్రైనీస్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# కుటుంబ వివాదంలో వ్యక్తికి జరిమానాతో పాటు జైలు శిక్ష

**కన్నాయిగూడెం, జై భీమ్ న్యూస్**



కన్నాయిగూడెం మండలంలోని బుట్టయిగూడెం గ్రామానికి చెందిన ఓవ్యక్తికి 3 నెలల జైలు శిక్ష మరియు 5వేల రూపాయల జరిమాన కోర్ట్ విధించినట్లు కన్నాయిగూడెం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళ్తే గతంలో 2022 నవంబర్ లో వృద్దురాలు ఐన తల్లి కుమ్మరి ఎర్ర మల్లక్క, బాగోగులు మరియు పోషణ విషయంలో కుమారులైన అన్న కుమ్మరి దుర్గయ్య , తమ్ముడు చిన్న వెంకటయ్య మధ్య గొడవ జరిగి, చిన్న వెంకటయ్య, దుర్గయ్య ను కొట్టడంతో దుర్గయ్య మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. దుర్గయ్య భార్య ఐన మణిక్యమ్మ ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్. ఐ సురేష్ కేస్ నమోదు చేసి దర్యాప్తు చేయ్యగా, గురువారం కోర్ట్ నుండి చిన్న వెంకటయ్య కు 3 నెలల జైలు శిక్ష మరియు 5 వేల జరిమానా విధించారు. శిక్ష కావడంతో %×.ా%. సురేష్, కన్నాయిగూడెం ఎస్.ఐ వెంకటేష్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్యామ్ ప్రసాద్, కోర్ట్ కానిస్టేబుల్ కె. మౌనిక లు తమ విధులలో ప్రతిభ చూపారు.

## యువతకి వాలీబాల్ కిట్ పంపిణీ చేసిన కన్నాయిగూడెం ఎస్ఐ ..ఐ.వెంకటేష్



**కన్నాయిగూడెం, జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలో,శుక్రవారం రోజున స్థానిక ఎస్ఐ వెంకటేష్ గుర్రెవుల గ్రామంలో యవతకు వాలీబాల్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,క్రీడలతో పాటు చదువులో రాణించాలన్నారు.మత్తుకు బానిసై తమ బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని,డ్రగ్స్ లాంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని,చదువుపై దృష్టి సారించి ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని ముందుకు సాగుతూ స్వామి వివేకానంద లాంటి మహత్ములను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలను అవరోధించి తల్లిదండ్రులకు,గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని యువకులకు తెలియజేయడం జరిగింది.

## గుర్తు తెలియని ట్రైన్ కిందపడి ప్రమాదవశాత్తు యువకుని మృతి




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

ఈ నెల 20న ఉదయం సుమారు 8:30 గంటలకు బోయిని నాగరాజు(22) తండ్రి వీరయ్య యాదవ్, స్టడీ బీటెక్ ఫైనల్ ఇయర్ లె%శీ%కలపల్లి గ్రామం నల్లబెల్లి మండలం అను వ్యక్తి కుమార్ పల్లిలో కిరాయికి ఉంటూ బోల్లికుంట వాగ్దేవి కాలేజ్ లో బీటెక్ చదువుచున్నాడు. కాజీపేట హాసన్ పర్తి మధ్యగల రైల్వే ఓవర్ బ్రిడ్జి కింద రైలు పట్టాలపై గుర్తుతెలియని ట్రైన్ ఢీకొని కానీ ప్రమాదవశాత్తు గాని మరే ఇతర కారణాలవల్ల గాని చనిపోయినాడని, పూర్తి వివరాలకు హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి 8712568532 ని సంప్రదించగలరని ఇన్స్పెక్టర్ నరేష్ తెలిపారు.

## ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలను పెంపొందించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

ప్రజలకు నిజాయితీతో సేవలందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైలుగా పదోన్నతి పొందిన తోట వీరస్వామి, కే పోచయ్య, ఎం రమేష్, ఎం సుధాకర్, పి రమేష్ లు శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా కు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలియజేసారు అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన ఎస్ఐలకు సూచించారు.

# మన నేరెళ్లను మనమే మరిచామా?

**మిమిక్రీ కళకు ప్రాణం పోసిన వేణుమాధవ్**
**ప్రపంచానికి ప్రతిభను చాటిన మహనీయుడు**

**వరంగల్,జూన్20(జై భీమ్ న్యూస్):**

మిమిక్రీ అనే కళను ప్రపంచానికి పరిచయం చేసి, దానిని ఐక్యరాజ్య సమితి వరకు తీసుకెళ్లిన ధీశాలి మన నేరెళ్ల వేణుమాధవ్ ధన్యజీవి. అంతటి మహానుభావుడు ఓ సామాన్యుడిలా మన కళ్లముందే నడయాడి మనలను వీడి వెళ్లారు. జూన్ 19న ఆయన వర్ధంతి. అయితే 19న పెద్దగా ఆయనను ఎవరూ పట్టించుకోలేదు. స్మరించుకోలేదు. ఆయన ప్రేమించి, ప్రవచించిన మిమిక్రీని సజీవంగా మనకందించారు. మిమిక్రీ ఉన్నన్నాళ్లూ నేరెళ్ల వేణుమాధవ్ మనకు సాక్షాత్కరిస్తూనే ఉంటారు. వరంగల్ నుంచి ప్రారంభమైన నేరెళ్ల వేణుమాధవ్ మిమిక్రీ ప్రస్థానం ఐరాస వరకు వెళ్లిందంటే తెలుగువారిగా మనకన్న గర్వించేవారు ఉండరు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కాలంలోనే అమెరికాలో ప్రదర్శనకు అవకాశం రావడంతో ఆయన పేరు దేశ వ్యాప్తంగా మార్మోగినప్పుడు తెలుగువారి గుండెలు మరింత పులకించి ఉంటాయి. ఆనాటి ఘటనలు తలుచుకుంటే నేటికీ మనం పులకించకుండా ఉండలేం. ఓ కళను సృష్టించిన స్రష్ట ఆయన. దానిని శబ్దప్రక్రియగా ఓ సబ్జక్టుగా రూపొందించి భావి తరాలకు మార్గం చూపారు. అయినా పురాణాల్లోనే ఇలాంటి చాతుర్యం ఉందని, అదంత భగవత్ కృప అని చెప్పుకుని, తన గొప్పతనమేమీ లేదని చెప్పుకోవడం ఆయన ఉదాత్తకు తార్కాణం. తనకు అబ్బిన మిమిక్రీ కళను ప్రపంచ వ్యాప్తంగా సుమారు 30 దేశాల్లో ప్రదర్శనలుగా ఇవ్వడం ఒక ఎత్తయితే 1971లో ఐక్యరాజ్య సమితిలో ప్రపంచ ప్రముఖుల గొంతులను అనుకరించి ప్రపంచం దృష్టినీ ఆకర్షించడం మరొక ఎత్తు. తన గొంతులో వెయ్యి గొంతుకలను పలికించడం ద్వారా మిమిక్రీ కళను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన కళాకారుడు తెలుగువాడయినందుకు... భారతీయుడైనందుకు మనమంతా గర్వపడాలి. పదో ఏటలోనే మిమిక్రీ కళపై మక్కువ పెంచుకున్న నేరెళ్ల తన ఆశయం మేరకు మిమిక్రీపైనే దృష్టి సారించి దానిని జగద్విఖ్యాతం చేయకుండా ఉండివుంటే ఇవాళ మిమిక్రీ అన్నది ప్రపంచానికి తెలిసేది కాదు. ఆయన జీవితం ఓ పాఠం. ఆధునిక తరానికి ఓ సక్సెస్ స్టోరీ. పోతన పుట్టిన ఓరుగల్లులో పుట్టిన మట్టిబిడ్డగా వేణుమాధవ్ తన గళం బలంతో ప్రపంచాన్ని శాసించారు. తొలితరం నటుడైన చిత్తూరు నాగయ్య స్వరాన్ని అనుకరించడం ద్వారా తన కళా ప్రస్థానానికి బాటలు వేసుకున్నది మొదలు ఆయన గొంతుకలో ఎందరి గొంతుకలు ఇమిడి పోయాయో చెప్పలేం. మహామహులే ఆయన గొంతుకకు పాదాక్రాంతులయ్యారు. ఉపాధ్యాయ వృత్తి చేపట్టినా..తనకు గుర్తింపు తెచ్చిన మిమిక్రీని మాత్రం వదలకుండా పెనవేసుకుని పోయారు. అలా మొదలైన ప్రస్థానం పది వేల ప్రదర్శనల వరకు కొనసాగిందంటే ఆయన పట్టుదల ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు. మిమిక్రీకి ఏమాత్రం గుర్తింపు లేని రోజుల్లోనే ఆ కళపై మక్కువ పెంచుకుని దానికి అర్థం పరమార్థం చెప్పి ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి మన వేణు మాధవ్ ధన్యజీవి. ఆయన ప్రతిభాపాటవాలను గుర్తించిన భారత ప్రభుత్వం 2001లో పద్మశ్రీ పురస్కారాన్ని అందజేసింది. కాకతీయ విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూ, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టరేట్లు ఇచ్చి సత్కరించాయి. వివిధ రాష్ట్రాల్లో ఆయన లెక్కలేనన్ని పురస్కారాలు, సత్కారాలు అందుకున్నారు. తిరుపతిలో అభిమానుల నుంచి గజారోహణ సత్కారం అందుకున్నారు.

## గిరిజన విద్యార్థుల రికార్డు యోగా

**విశాఖపట్నం,జూన్ 20(జై భీమ్ న్యూస్):**

గతంలో ఎప్పుడూ లేని విధంగా గిరిజన బిడ్డలు చరిత్ర సృష్టించారని మతం÷-రి లోకేశ్ అన్నారు. 25వేల మంది విద్యార్థులు ఒకేసారి సూర్య నమస్కారాలు చేయడం గిన్నిస్ రికార్డుగా శనివారం ప్రకటిస్తారు. విద్యార్థులందరికీ ప్రధానమంత్రి మోదీ, సీఎం చంద్రబాబు తరఫున అభినందనలు. యోగా ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు.. ఈసారి విశాఖపట్నంలో నిర్వహించేందుకు అవకాశం ఇవ్వాలని ప్రధాని మోదీని కోరాం. రేపు 5 లక్షల మంది యోగాంధ్రలో పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సృష్టించబోతున్నాం అన్నారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గిన్నిస్ రికార్డు సృష్టించేలా 108 నిమిషాల్లో 108 సూర్యనమస్కారాలు చేసిన 25వేల మంది గిరిజన విద్యార్థులను మంత్రి లోకేశ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఒక్క పిలుపుతో ప్రపంచం మొత్తం మనవైపు చూసే విధంగా చేసినందుకు అల్లూరి జిల్లా విద్యార్థులకు ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు. ఈరోజు మనందరం గర్వపడాల్సిన రోజు. యావత్ భారతదేశం కాదు.. ప్రపంచం మొత్తం విశాఖవైపు చూసిన రోజని అన్నారు. యోగా అనేది కేవలం ఆసనాలు కాదు. మనందరికీ క్రమశిక్షణ నేర్పేది. నేను కూడా విద్యార్థి దశలో ఉన్నప్పుడు మా నాన్న నాతో యోగా చేయించేవారు. ఉదయాన్నే నిద్రలేపుతుంటే ఇబ్బంది పడేవాణ్ని. కానీ, ఆనాడు ఆయన నేర్పించిన క్రమశిక్షణ వల్లే ఈరోజు ఈ స్థాయికి వచ్చా. అదే క్రమశిక్షణ పట్టుదల మీ అందరిలో ఉంది. ఏ ఆశయాలతో ముందుకెళ్లాలనుకుంటున్నారో.. ఆవిధంగా ముందుకెళ్లండి. విజన్‌తో పనిచేయండి. మీరు ఏదైతే సాధించాలనుకున్నారో ఆశక్తి మీలో ఉంది. కలలు కనండి.. కష్టపడి పట్టుదలతో కృషి చేయండని మంత్రి లోకేశ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రులు సంధ్యారాణి, సత్యకుమార్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బనకచర్లపై ఎపి సిఎంతో చర్చలకు సిద్ధం

**జలవివాదాల పరిష్కారానికి ముందుంటాం**
**ఎపితో కలసి వెళ్లాలన్నదే మా సిద్దాంతం**
**ఇరు రాష్ట్రాల మధ్య వివాదాలు కోరుకోవడం లేదు**
**23న కేబినేట్‌లో చర్చించి ఎపిని చర్చలకు ఆహ్వానిస్తాం**
**బిఆర్ఎస్ హయాంలోనే బనకచర్ల కోసం జీవోలు**
**ఆనాడు మాట్లాడని హరీష్ ఇవ్వాళ మాట్లాడడంలో అర్థం లేదు**
**ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో సిఎం రేవంత్ రెడ్డి**

**న్యూఢిల్లీ,జూన్20(జై భీమ్ న్యూస్):**

బనకచర్ల అంశం గురించి కూర్చొని మాట్లాడుకుంటే వివాదం ఉండదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎపి సిఎం చంద్రబాబుతో కలసి మాట్లాడేందుకు తనకు అభ్యంతరం లేదన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. బనకచర్ల-గోదావరి ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధమని ప్రకటించారు. 23న కేబినేట్ భేటీలో దీనిపై చర్చిస్తామని అన్నారు. ఎపి సిఎంను తామే ఆహ్వానిస్తామని కూడా అన్నారు. 'ఏపీ.. కేంద్రానికి పీఎఫ్ఆర్ ఇవ్వడం వల్లే వివాదం మొదలైంది. పీఎఫ్ఆర్ ఇచ్చేముందే తెలంగాణతో చర్చించి ఉంటే వివాదం ఉండేదికాదు. ఆంధ్రప్రదేశ్ ప్రీ ఫీజిబులిటి రిపోర్ట్ (పీఎఫ్ఆర్) ఇచ్చిన వెంటనే కేంద్రం స్పందిస్తోంది. బనకచర్లపై కేంద్రం అన్ని రకాల చర్యలకు సిద్ధమైంది. ఇద్దరు సీఎంలు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై చర్చిద్దాం. ఒక రోజు కాదు నాలుగు రోజులైనా చర్చిద్దాం. రాష్ట్రాలమధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయన్నారు. న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దాం. వివాదాల పరిష్కారంలో నాకెలాంటి బేషజాలు లేవు. ఇద్దరు వ్యక్తులు కాదు.. రాష్ట్రాల మధ్య వ్యవహారం ఇది. విభజనచట్టం ప్రకారం ప్రాజెక్టుల్లో మార్పులు చేస్తే చెప్పుకోవాలి. విభజన చట్టం ప్రకారం గతంలో సీఎంల స్థాయిలో చర్చలు జరిపాం. అనేక అంశాలను సీఎం స్థాయిలో చర్చించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 'తెలుగువారి మధ్య అనవసరమైన సమస్యలు ఉండొద్దు. పైన, కింద ఉన్న రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదు. కింది రాష్ట్రంగా ఏపీకి హక్కులు ఉన్నాయంటున్నారు. అదే రకమైన హక్కులు తెలంగాణకు కూడా ఉంటాయి. ఈనెల 23న రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉంది. కేబినెట్‌లో బనకచర్లపై చర్చిస్తాం. ఒక అడుగు ముందుకేసి మేమే ఏపీని చర్చలకు పిలుస్తాం. మోదీ సీట్లో కూర్చోవాలంటే చంద్రబాబు సపోర్టు కావాలి. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావాలంటే గోదావరి నీటిని తరలించాలి. విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉంది. బనకచర్ల అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టు. బనకచర్లపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందే. 2016, 2018లో ఏపీ సర్కారు రెండు జీవోలు ఇచ్చింది. ఏపీ జీవోల ఆధారంగా వ్యాప్కోస్ 150 పేజీల నివేదిక ఇచ్చింది. గోదావరి-పెన్నా అనుసంధానంలో బనకచర్ల ఒక భాగం. 86 రోజుల్లో 400 టీఎంసీలు తరలించేలా బనకచర్ల డిజైన్ చేశారు. గోదావరిలో 968 టీఎంసీలు వాడే వెసులుబాటు తెలంగాణకు ఉంది. కేటాయించింది వాడుకునేందుకు అవకాశం ఇవ్వట్లేదు. కేటాయింపులు వాడుకునే అవకాశం ఇవ్వక పోవడంతోనే వివాదం. కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడం మంచిది. ఈ వివాదం పరిష్కారానికి ఎలాంటి డెడ్‌లైన్ లేదు' అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పొరుగు రాష్ట్రం ఏపీతో వివాదాలు కోరుకోవట్లేదని.. కానీ ఎవరి కోసమో మా హక్కులు వదులుకోబోమని తేల్చి చెప్పారు. జూన్ 23న కేబినెట్ భేటీ నిర్వహించి.. ఇందులో బనకచర్ల ప్రాజెక్టు గురించి చర్చిస్తామన్నారు. ఆ తర్వాత అవసరమైతే మేమే ఒక అడుగు ముందుకేసి బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ గవర్నమెంట్‌ని చర్చలకు ఆహ్వానిస్తామన్నారు. చర్చల ద్వారానే జల వివాదాలకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పొరుగు రాష్ట్రంలో తెలంగాణ అనవసరమైన వివాదాలను కోరుకోవడం లేదని.. పైన ఉన్న కర్ణాటకతో సత్సబంధాలు కొనసాగిస్తున్నట్లే ఏపీతోనూ మంచి రిలేషన్ కొనసాగించుకోవాలనేది మా విధానమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మళ్లీ తెలంగాణ సెంటిమెంటును అడ్డంపెట్టుకుని రాజకీయం చేయాలని చూస్తోందని.. ఇప్పుడు గోదావరి జలాల ఇష్యూని చచ్చిపోయిన బీఆర్ఎస్ సంజీవనిలా వాడుకోవాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. తెలంగాణకు సాగునీటిలో విషయంలో అన్యాయం చేసిందే కేసీఆర్, హరీష్ రావు అని ఫైర్ అయ్యారు. బనకచర్ల ప్రాజెక్టుకు బీజం పడిందే 2016 బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అని గుర్తు చేశారు. 2016-2018లో బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం కోసం సర్వే చేయాలని ఏపీ ప్రభుత్వం జీవోలు ఇచ్చిందని.. అప్పుడు తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు అభ్యంతరం చెప్పలేదు..? ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా ఎందుకు కోర్టులను ఆశ్రయించలేదని ప్రశ్నించారు. గోదావరి వరద జలాలను ఏపీకి తరలించుకుపోయేందుకు అపెక్స్ కౌన్సిల్లో అప్పటి సీఎం కేసీఆర్ ఆమోదం తెలిపారని అన్నారు. కేసీఆర్, హరీష్ రావు చెప్పే అబద్దాలకు దేవుడు కూడా ఆశ్చర్యపోతాడని, నేనేనా వీళ్లను సృష్టించిదని షాక్ అవుతాడని ఎద్దేవా చేశారు. హరీష్ రావు అతి తెలివితో అసహనంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. హరీష్ రావు తాటి చెట్టులా పెరిగాడు గానీ సరియైన నాలెడ్జి లేదన్నారు. నీటి జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగడానికి ప్రధాన కారకుడు హరీష్ రావు అని ఆరోపించారు. ఇప్పుడు ప్రధాని మోడీకి చంద్రబాబు నాయుడు అవసరం. ఏపీలో మళ్ళీ ఎన్నికల్లో గెలిచేందుకు చంద్రబాబుకు గోదావరి వరద జలాల అవసరం. అలాగే తెలంగాణలో పార్టీని బతికించుకోవడానికి బీఆర్ఎస్?కు బనకచర్ల ఇష్యూ అవసరం. వీరంతా కలిసి మమ్మల్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. కేబినెట్ ఆమోదంతోనే కాళేశ్వరం డిజైన్లు రూపొందించారన్న బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలకు తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కిషన్ రెడ్డికి ట్యూషన్ మాస్టర్ కేసీఆర్.. కేటీఆర్‌కు లైజనింగ్ ఆఫీసర్ కిషన్ రెడ్డి అని సీఎం రేవంత్ సెటైర్ వేశారు.

# పోలీసులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ములుగు పోలీస్ స్టేషన్లో తనిఖీ చేసిన ములుగు జిల్లా ఎస్పీ శబరిస్**



**ములుగు, జై భీమ్ న్యూస్**

ములుగు పోలీస్ అధికారుల విధులు పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు నమ్మకం కలిగే ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించాలని ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశించారు, శుక్రవారం సాయంత్రం ములుగు జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు మొదట ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు రిసెప్షన్ సెంటర్ను పనితీరును అడిగి తెలుసుకున్నారు ఫిర్యాదు దారులతో మర్యాదగా వ్యవహరించాలని ఫిర్యాదు అందిన వెంటనే విచారణ అధికారిని నియమించి విచారణ అనంతరం ఆలస్యం చేయకుండా కేసు నమోదు చేయాలని సూచించారు వైఎస్ విధానం అమలు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు స్టేషన్ రికార్డులను పరిశీలించి ప్రతి సర్జికల్ కు ఎప్పటికప్పుడు ఫైల్ లో ఆన్లైన్లో అప్డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు సిబ్బంది ప్రతి ఒక్కరిని విడివిడిగా వారు నిర్వహించే విధులను వారి వ్యక్తిగత సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట ములుగు డిఎస్పి రవీందర్ ఎస్బి ఇన్స్పెక్టర్ శంకర్ ములుగు సిఐ సురేష్ ములుగు పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ వెంకటేశ్వరరావు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించి ప్రమాదాలను నివారిద్దాం

**తాడ్వాయి ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి**



**తాడ్వాయి.జై భీమ్ న్యూస్**

తాడ్వాయి మండల కేంద్రంలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రమాదాలను అరికడదాం అంటూ స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వినూత్న కార్యక్రమం చేపట్టారు మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించి హెల్మెట్ ప్రాధాన్యతను వివరిస్తూ యువతకు చైతన్యవంతులు చేస్తూ అవగాహన కల్పించారు ఇందులో భాగంగా వివిధ గ్రామాలకు హెల్మెట్ ధరించి ఓటర్ సైకిల్ పై వెళ్తున్న ద్విచక్ర వాహనదారులకు ఎస్సై పూల బోకేలతో బహుకరించి శాలువాలతో సత్కరించారు వీరిని పూర్తిగా తీసుకొని యువత అవగాహన కలిగి ఉండాలని యువతకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్టేషన్ సివిల్ సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఫోటోపై వివాదం

**సిద్దిపేట,జూన్20(జై భీమ్ న్యూస్):**

దుబ్బాకలో ఇందిరమ్మ ఇళ్ల పత్రాల పంపిణీ గందరగోళంగా మారింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఫొటో చిన్నదిగా ఉండటంతో ఎమ్మెల్యేతోపాటు భారాస కార్యకర్తలు తీవ్ర అభ్యంతరం తెలిపారు. దీంతో భారాస కార్యకర్తలకు పోటీగా కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అధికారులు, పోలీసులు సముదాయించే ప్రయత్నం చేశారు. అయినా ఇరు వర్గాలు తగ్గకపోవడంతో కార్యక్రమం రసాభాసగా మారింది. అదే సమయంలో కార్యక్రమానికి హాజరయ్యేందుకు మంత్రి జి.వివేక్ వెంకటస్వామి అక్కడి చేరుకున్నారు. పరిస్థితి చూసి జిల్లా పాలనాధికారి హైమావతి.. పోలీసులు, అధికారులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సభా వేదికపైకి వచ్చిన ఎమ్మెల్యే.. ప్రోటోకాల్ లేని వ్యక్తులు దిగాలని సూచించడంతో కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# భూమన కరుణాకర్ బురదజల్లే యత్నాలు

**వేదపారాయణానికి ఎక్కడా లోటు లేదు**
**అర్చకులపై వేధింపులు పూర్తి అబద్దం**
**నిర్దిష్ట ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారు**
**భూమన ఆరోపణలను తిప్పికొట్టిన టిటిడి**

**తిరుమల,జూన్20(జై భీమ్ న్యూస్):**

తిరుమల తిరుపతి దేవస్థానంపై వైఎస్సార్ సీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలపై టీటీడీ బోర్డు స్పందించింది. టీటీడీపై భూమన ఆరోపణలు అవాస్తవాలు, అభూత కల్పనలే అని స్పష్టం చేసింది. భూమన నిర్దిష్టమైన ఆధారాలు లేకుండా టీటీడీ మీద బురద జల్లడం శోచనీయమంటూ మండిపడింది. శ్రీవారి ఆలయంలో తరతరాలుగా వస్తున్న వేద పారాయణానికి తూట్లు పొడిచే ప్రయత్నం జరుగుతోందని.. వేద పారాయణ చేసే వారితో అవహేళనగా మాట్లాడారనటం పూర్తిగా అవాస్తవం అని టిటిడి పేర్కొంది. తిరుమలలోని అన్ని ముఖ్య ప్రాంతాలతో పాటు కాలిబాట మార్గాల్లో కూడా ఓం నమో వేంకటేశాయ నామాన్ని ప్రతిధ్వనించేలా ఏర్పాటు చేశాం. వేద పాఠశాలల్లో వేద విద్యార్థులకు శారీరక, మానసిక దృఢత్వం పెంచే విధంగా కూడా చర్యలు చేపడుతున్నాం. శ్రీవారి ఆలయంలో విధులు నిర్వర్తించే అర్చకులను తనిఖీ చేయడమన్నది పూర్తిగా వాస్తవ దూరం. అర్చకులకు ఇచ్చే గౌరవంలో ఎలాంటి లోటుపాట్లు లేవు. ఆలయం లోపల ఇటీవల కాలంలో అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగింది. శ్రీవారి దర్శనాలు, తీర్థ ప్రసాదాలు, తదితర అంశాలపై భక్తుల నుంచి అభిప్రాయ సేకరణ విధానాన్ని ప్రారంభించి పారదర్శకతకు పెద్దపీట వేశాం. టీటీడీ కేటాయించిన స్థలానికన్నా ఎక్కువ స్థలం ఆక్రమించి నిర్మాణం చేపట్టినందుకు కోర్టు ఆదేశాలు ప్రకారం విశాఖ శారదా పీఠం, మరో రెండు మఠాలకు నోటీసులు జారీ చేశాం. ఏఐ టెక్నాలజీతో దర్శనం చేయిస్తామని చెప్పి.. భక్తులను అడ్డుకుంటున్నారని అవాస్తవాలు పలికే ముందు నిజాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుంది.తంలో ఎన్నడూ లేని విధంగా పరిస్థితులను ఎప్పటికప్పుడు విశ్లేషించి భక్తుల సౌకర్యార్థం శాస్త్రీయ పద్ధతిలో సమయ పాలన పాటిస్తూ.. క్యూలైన్లను పకడ్బందీగా నిర్వహిస్తూ వస్తున్నాం. బయట క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు 22 ఫుడ్ కౌంటర్లను అదనంగా ఏర్పాటు చేసి శ్రీవారి సేవకుల ద్వారా అన్న పానీయాలను అందిస్తున్నాం. చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా వారాంతాల్లో భక్తులకు సౌకర్యవంతమైన దర్శనాలను అందిస్తున్నాం. ఏఐ ప్రాజెక్టు సాకారం కావడానికి టీటీడీ అన్ని చర్యలు తీసుకుంటోంది. 2023 సంవత్సరం పరకామణిలో జరిగిన ఒక సంఘటన కారణంగా ఏర్పడిన అపవాదును తొలగించడానికి ఒక సంవత్సర కాలంగా ఒక పకడ్బందీ వ్యవస్థను ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ వ్యవస్థపై కోల్పోయిన నమ్మకాన్ని పున:స్థాపించేలా పరకామణిలో ఎస్ఓపీ తయారు చేశాం. ఎవరైనా పరకామణిలో ప్రవేశించాలంటే ఈ ఎస్ఓపీలో పేర్కొన్న విధంగా భద్రతా తనిఖీలు చేయడం జరుగుతుంది. ఇంతటి పకడ్బందీ వ్యవస్థ వల్ల గత సంవత్సర కాలంగా పరకామణిలో ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం' అని పేర్కొంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV




# లండన్‌లో బోయ్ ఫ్రెండ్‌తో కలిసి కెమెరాకు చిక్కిన జాన్వీ కపూర్!

బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తరచూ వార్తల్లో నిలుస్తున్నారు. తాజాగా ఆమె తన బాయ్‌ఫ్రెండ్ శిఖర్ పహారియాతో కలిసి లండన్‌లో పర్యటిస్తున్నారు. ఇటీవల సినిమాల నుంచి కాస్త విరామం దొరకడంతో, ఆ సమయాన్ని ఆమె తన ప్రియుడితో గడుపుతున్నట్లు తెలుస్తోంది. గతంలోనూ ఈ జంట ముంబైలోని రెస్టారెంట్ల వద్ద, తిరుమల శ్రీవారి దర్శన సమయంలోనూ కలిసి కనిపించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వీరిద్దరూ లండన్ వీధుల్లో కలిసి నడుచుకుంటూ వెళుతున్న సమయంలో ఎవరో అభిమాని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతోంది. ప్రైవసీ కోసం లండన్ వెళ్లినా, అభిమానుల కంటపడకుండా జాన్వీ తప్పించుకోలేకపోయారు. ఈ వీడియో చూసిన పలువురు నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్లు చేస్తున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే, జాన్వీ కపూర్ ప్రస్తుతం మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన ప్రతిష్ఠాత్మక చిత్రం 'పెద్ది'లో నటిస్తున్నారు. ఈ సినిమాలో ఆమె పక్కా పల్లెటూరి అమ్మాయి పాత్రలో కనిపించనున్నారని సమాచారం. సినిమా షూటింగ్ వేగంగా జరుగుతుండగా, జాన్వీ పాత్రకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడయ్యే అవకాశం ఉంది.

# 'కుబేర'లో నాది సీబీఐ ఆఫీసర్ పాత్ర: నాగార్జున

ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున, విలక్షణ దర్శకుడు శేఖర్ కమ్ముల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'కుబేర'. ఈ సినిమాలో తమిళ స్టార్ హీరో ధనుష్, రష్మిక మందన్న కూడా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. భారీ అంచనాలతో రూపొందుతున్న ఈ సినిమా గురించి నాగార్జున తాజాగా కొన్ని ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. చెన్నైలో జరిగిన ఓ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 'కుబేర'లో తాను ఒక సీబీఐ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నట్లు తెలిపారు. సినిమాలో తన పాత్ర గురించి వివరిస్తూ, "నేను ఒక మధ్యతరగతి వ్యక్తి పాత్రలో కనిపిస్తాను. సీబీఐ అధికారిగా నటిస్తున్నాను. మంచి చేయాలా, చెడు చేయాలా అనే సంఘర్షణ నా పాత్రలో ఉంటుంది" అని నాగార్జున చెప్పారు. తన పాత్రకు అనేక కోణాలు ఉన్నాయని, దర్శకుడు శేఖర్ కమ్ముల దాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. "సూక్ష్మమైన నటనకు మంచి అవకాశం ఉన్న పాత్ర ఇది" అని ఆయన అన్నారు. ఇటీవలి కాలంలో మల్టీస్టారర్ చిత్రాలు ఎక్కువగా రావడంపై అడిగిన ప్రశ్నకు నాగార్జున స్పందిస్తూ, "మంచి కథలు రావాలంటే స్టార్లు కలిసి పనిచేయాలి. నేను గతంలో చాలా సినిమాలు చేశాను. మా నాన్నగారు (ఏఎన్‌ఆర్), ఎన్టీఆర్ గారు, కృష్ణ గారు, శోభన్ బాబు గారు.. వీళ్లందరూ కలిసి ఎన్నో చిత్రాల్లో నటించారు" అని గుర్తుచేశారు. దర్శకుడు శేఖర్ కమ్ములతో పనిచేయడం గురించి మాట్లాడుతూ, "ఆయన 'ఆనంద్' సినిమా తీసినప్పటి నుంచీ మనందరికీ ఆయన చిత్రాల గురించి తెలుసు. ఆయన సినిమాలు నాకెంతో ఇష్టం. ఆయన కథల్లో సామాజిక స్పృహ ఉంటుంది" అని నాగ్ పేర్కొన్నారు. చాలాకాలంగా శేఖర్ కమ్ములతో పనిచేయాలని అనుకుంటున్నట్లు తెలిపారు. 'కుబేర' చిత్రంలో నాగార్జున, ధనుష్, రష్మికతో పాటు జిమ్ సర్భ్ కూడా ఒక కీలక పాత్రలో నటిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత అయిన ధనుష్, శేఖర్ కమ్ములతో కలిసి పనిచేస్తుండటం ఇదే మొదటిసారి కావడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా, నికేత్ బొమ్మి సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. రామకృష్ణ సబ్బాని, మోనికా నిగోత్రే ప్రొడక్షన్ డిజైనర్లుగా వ్యవహరిస్తున్నారు. చైతన్య పింగళి ఈ చిత్రానికి సహ రచయితగా ఉన్నారు. కావ్య శ్రీరామ్, పూర్వా జైన్ కాస్ట్యూమ్స్ డిజైన్ చేశారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ పతాకంపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. విడుదల కానున్న వెర్షన్ నిడివి 181 నిమిషాలు (మూడు గంటల ఒక నిమిషం)గా ఉంది. 'కుబేర' చిత్రం జూన్ 20న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



# సినిమా వాళ్ల కోసం సితారే జమీన్ పర్

### ప్రియురాలు గౌరీ స్ప్రాట్‌తో కలసి వచ్చిన అమీర్ ఖాన్

బాలీవుడ్ స్టార్‌హీరో ఆమిర్ ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'సితారే జమీన్ పర్'. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో ఆర్.ఎస్.ప్రసన్న దీనిని రూపొందించారు. ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించింది. సినీ తారల కోసం గురువారం సాయంత్రం ఈ సినిమా ప్రీమియర్ షో ముంబయిలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి బాలీవుడ్ స్టార్ హీరోలు షారుక్ ఖాన్, సల్మాన్ ఖాన్, అలనాటి నటి రేఖ, నటుడు విక్కీ కౌశల్‌తోపాటు పలువురు హాజరయ్యారు. సినిమా వీక్షించిన అనంతరం చిత్రబృందంతో తమ అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమిర్ ప్రత్యేకాకర్షణగా నిలిచారు. తన ప్రియురాలు గౌరీ స్ప్రాట్‌తో కలిసి ఆయన ఈ వేడుకలో సందడి చేశారు. ఆమెతో చిరునవ్వులు చిందిస్తూ ఫొటోలకు పోజులిచ్చారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న సల్మాన్‌ఖాన్.. తన స్నేహితుడు ఆమిర్‌పై జోకులు వేశారు. ఈ సినిమా తానే చేయాల్సిందని మధ్యలో ఆమిర్ వచ్చి చేరారంటూ సరదాగా చెప్పారు. 'ఈ సినిమా తెరకెక్కించడానికి ముందు ఏం జరిగిందో మీకు తెలియదు. ఈరోజు నేను మీతో ఆ కథంతా చెబుతా. ఓసారి ఆమిర్ నన్ను ఇంటికి ఆహ్వానించి ఈ కథ గురించి చెప్పాడు. కథ నాకెంతో నచ్చింది. తప్పకుండా చేస్తానని చెప్పా. కొన్నిరోజుల తర్వాత ఆయన నుంచి ఫోన్ వచ్చింది. తానే ఈ సినిమా చేస్తున్నానని చెప్పాడు. అందుకు నేను సంతోషించాను. తన నిర్ణయాన్ని మెచ్చుకున్నాను' అని అన్నారు. అనంతరం ఆమిర్ ఖాన్ – కిరణ్‌రావు విడాకుల పైనా సల్మాన్ సరదాగా వ్యాఖ్యలు చేశారు. 'నిజం చెప్పాలంటే ఆమిర్ ఈ కథ నాకెప్పుడో చెప్పారు. ఆయన అప్పుడే ఈ సినిమాపై వర్క్ చేయాల్సింది కాకపోతే ఆ సమయంలో వేరే పేపర్ వర్క్‌లో బిజీగా ఉన్నారు' అని అన్నారు. సల్మాన్ మాటలతో అక్కడున్న ఫొటోగ్రాఫర్లు అందరూ నవ్వులు పూయించారు. ఈ ఏడాది తన 60వ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రెస్‌మీట్‌లో గౌరీ స్ప్రాట్‌తో రిలేషన్ గురించి ఆమిర్ బయటపెట్టారు. ఏడాదిన్నర నుంచి ఆమె తో డేటింగ్‌లో ఉన్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా ఆమెను మీడియాకు పరిచయం చేశారు. గౌరీ కొంతకాలంగా ఆమిర్‌ఖాన్ నిర్మాణసంస్థలో సహాయకురాలిగా పనిచేస్తున్నారు. వీరి మధ్య 25 ఏళ్ల స్నేహబంధం ఉంది.




# కుబేర సినిమా విడుదల సందర్భంగా సాయిపల్లవి స్పందన



**ధనుష్, నాగార్జునల 'కుబేర' చిత్రంపై నటి సాయి పల్లవి స్పందన**
**సినిమాలో అనేక ప్రత్యేకతలున్నాయని వెల్లడి**
**ధనుష్, నాగార్జున పాత్రలు అద్భుతంగా ఉంటాయని వ్యాఖ్య**
**రష్మిక పాత్ర పవర్‌ఫుల్‌గా ఉంటుందని ప్రశంస**
**దర్శకుడు శేఖర్ కమ్ములను గురువుగా అభివర్ణించిన సాయి పల్లవి**

నాగార్జున, ధనుష్ ప్రధాన పాత్రల్లో నటించిన 'కుబేర' చిత్రం ఈరోజు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా నటి సాయి పల్లవి సినిమాపై తన అభిప్రాయాలను పంచుకుంటూ, చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌లో ఎన్నో విశేషాలు ఉన్నాయని, ఇది టీమ్ అందరికీ సంతోషాన్ని ఇవ్వాలని ఆమె ఆకాంక్షించారు. సాయి పల్లవి మాట్లాడుతూ, "'కుబేర' ఎంతో ప్రత్యేకమైన చిత్రం. సవాలుతో కూడిన పాత్రలను ఎంచుకోవడంలో ముందుండే ధనుష్ మరోసారి తన నటనతో ఆకట్టుకుంటారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో నాగార్జున గారిని ఇలాంటి అద్భుతమైన పాత్రలో చూడటం అభిమానులకు పండుగే. రష్మిక పోషించిన పాత్ర కూడా ప్రేక్షకులను మెప్పిస్తుంది. దేవిశ్రీ ప్రసాద్ గారి కెరీర్‌లోని ఉత్తమ ఆల్బమ్‌లలో ఇది ఒకటి అవుతుంది" అని పేర్కొన్నారు. ముఖ్యంగా దర్శకుడు శేఖర్ కమ్ముల గురించి చెబుతూ, "నాకెంతో ఇష్టమైన దర్శకుడు, స్వచ్ఛమైన మనసున్న వ్యక్తి శేఖర్ కమ్ముల గారు. తన కథలతో ఎంతోమందిలో స్ఫూర్తి నింపారు. వారిలో నేనూ ఒకదాన్ని. నా గురువుగారు ఎప్పుడూ సంతోషంగా, ఆరోగ్యంగా ఉంటూ ఇలాంటి అద్భుతమైన కథలెన్నో మనకు అందించాలని కోరుకుంటున్నాను" అని సాయి పల్లవి తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ సినిమా కోసం పనిచేసిన ప్రతిఒక్కరికీ ప్రశంసలు దక్కాలని ఆమె అన్నారు. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్‌మోహన్‌రావు నిర్మించారు.

# నాని హిట్-3 సినిమాకు చిక్కులు

### కథను కాపీ కొట్టారంటూ కోర్టుకెక్కిన రచయిత

నాచురల్ స్టార్ నాని హీరోగా, శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'హిట్-3'. మే 1వ విడుదలైన ఈ సినిమా ఘన విజయం సాధించింది. నాని కెరీర్‌లోనే 100 కోట్ల క్లబ్‌లో చేరింది. అయితే తాజాగా ఈ సినిమా చిక్కుల్లో పడింది. ఈ సినిమాలో తన కథను కాపీ కొట్టారని అంటూ.. ఓమహిళ కోర్టుకెక్కింది. హిట్-1, హిట్-2 చిత్రాల సిరీస్‌లో భాగంగా శైలేష్ హిట్-3ని తెరకెక్కించారు. అయితే తన స్టోరీని కాపీ కొట్టారంటూ మహిళా రచయిత విమల్ సోని మద్రాస్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అంతేకాక విమల్ సోని నానికి వీరాభిమాని అని పేర్కొన్నారు. తాను రాసిన ఏజెంట్ 11, ఏజెంట్ కథల నుంచి హిట్-3 సినిమాను తీశారని ఆమె తెలిపారు. దీంతో హిట్-3 మేకర్స్‌పై కాపీరైట్ కేసు వేశారు. ఆమె రచించిన ఒరిజినల్ కాపీని కోర్టుకు సమర్పించారు. అయితే గతంలో కూడా దర్శకుడు శైలేష్ కొలను ఇలాంటి వివాదాన్ని ఎదురుకున్నారు. వెంకటేష్ హీరోగా ఆయన 'సైంధవ్' అనే సినిమాను తెరకెక్కించిన విషయం తెలిసిందే. ఈ సినిమా కథను కూడా కాపీ కొట్టారు అంటూ అప్పట్లో ఆరోపణలు వచ్చాయి.

